http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 28 ఫిబ్రవరి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-


Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలి

ఎమ్మార్ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ.. కీలక అంశాలపై చర్చ

వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జ్ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలి

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

- "తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తాం
- తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయి
- రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యం
- గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణం

హైదరాబాద్


దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నానన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను - మిగతా3లో





## మైతీలు వెనక్కి తగ్గారా ?

- మణిపూర్ గవర్నర్‌కు ఆయుధాలు అప్పగింత !
- మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసింది
- రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది.
- గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది
- మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్



## పిల్లులకీ బర్డ్ ఫ్లూ.. నెక్స్ట్ మనుషులకేనా?

- పిల్లులలో ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు
- తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది
- పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు

# ఈ ప్రమాదం.. గత ప్రభుత్వ వైఫల్యమే



- రెండు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి
- నాకు హెలికాప్టర్లో తిరగాలి అన్న షోకు లేదు
- గత ప్రభుత్వం నీటి తోలింపు పనులు చేపట్టి ఉంటే ప్రమాదం జరగకపోయేదన్న మంత్రి
- హరీశ్ రావు రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- మేము ప్రజాస్వామ్యుతంగా జరిగిన ప్రమాదంపై అందరూ చూసేందుకు అనుమతి ఇస్తున్నాం.
- రెండు నెలల్లో తిరిగి సొరంగం తవ్వకాల పనులు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

మహబూబ్ నగర్:

మరో రెండు మూడు రోజుల్లో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అదే సమయంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను రెండు, మూడు నెలల్లో పునః ప్రారంభిస్తామన్నారు మంత్రి.' పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. ఈరోజు ఎస్ఎల్బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతోంది. హరీష్ రావు మాటలు పూర్తి అబద్ధాలు.. గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీల గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ వాళ్లు పనులు వదిలిపెట్టి వెళ్లారు. వారు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీల నీళ్లు వచ్చి, మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవి. మేము ప్రజాస్వామ్యుతంగా జరిగిన ప్రమాదంపై అందరూ - మిగతా3లో



## రేవంత్.. మెట్రో అడ్డుకున్నట్లు నిరూపించే దమ్ముందా?

- బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకో..
- రేవంత్‌కు కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా?
- రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారు
- చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు
- ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరం

ఢిల్లీ


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలి. నిజంగా రేవంత్‌కు ధైర్యం ఉంటే తాను మెట్రోను అడ్డుకున్నా అనే విషయం నిరూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు మెట్రోపై ప్లానింగ్ ఉందా? అని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక తానా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా అని నిలదీశారు. తెలంగాణకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో తాను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకువస్తున్నానని చెప్పారు. గురువారం ఢిల్లీ

## ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి

- ముగిసిన మహా కుంభమేళా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్
- పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ
- భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని
- యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారు








## పాకిస్థాన్‌కు అంత సీన్ లేదు

- ఐరాసా భేటీలో తేల్చిచెప్పిన భారత్
- కశ్మీర్‌లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందని పాక్ ప్రతినిధి వ్యాఖ్య
- ప్రజాస్వామ్యం విషయంలో ఇతరులకు చెప్పే స్థాయి పాక్ కు లేదన్న భారత రాయబారి

# ఆరు రోజులైనా ఇప్పటికీ రాలేదు రేవంత్ రెడ్డి

- ఎందుకింత బాధ్యతారాహిత్యం..? : హరీశ్‌రావు
- ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా?
- బృందాల మధ్య సమన్వయం సాధించడంలో ప్రభుత్వం విఫలమైంది
- టన్నెల్‌లోకి వెళ్లేందుకు మాకు అనుమతి ఇవ్వలేదు.



నాగర్‌కర్నూల్

ఎస్ఎల్బీసీ ప్రమాద ఘటన జరిగి ఆరు రోజులైనా సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ రాలేదు.. ఎందుకింత బాధ్యతా మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం ముఖ్యమా? ఎనిమిది మంది ప్రాణాలు కాపాడటం ముఖ్యమా? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. బృందాల మధ్య

# పిల్లులకీ బర్డ్ ఫ్లూ..

# నెక్ట్స్ మనుషులకేనా?




**భోపాల్ :** ఇప్పటికే యావత్ భారతదేశాన్ని బర్డ్ ఫ్లూ మహమ్మారి భయపెడుతుండగా.. ఇప్పుడు మరో అప్‌డేట్ వచ్చింది. ఈ వైరస్ కేవలం కోళ్లలోనే కాదు.. పిల్లులకూ వ్యాప్తిస్తోందని వైద్యులు నిర్ధారించారు. తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది. పిల్లులలో ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు అని నిపుణులు చెబుతున్నారు. పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు పెరుగుతున్నాయి.

'%ఎ5చీ%1 క్లాసికల్‌గా ఏవియన్ వైరస్. కానీ కొన్ని ఉత్పరివర్తనలు ఇతర జంతువులు, పక్షుల్లో వ్యాప్తిం చెందడానికి అవకాశాన్ని కల్పిస్తాయి. కోవిడ్-19 మాదిరిగానే.. ఇది కూడా తన ఆకృతి మార్చుకునే అవకాశం ఉన్నందున ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి.' అని పలువురు నిపుణులు చెబుతున్నారు. అయితే, %ICAR-NIHSAD%, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్తలు.. ఈ జనవరిలో నాగ్‌పూర్ సరిహద్దులో ఉన్న చింద్వారాలో పిల్లులకు బర్డ్ ఫ్లూ సోకిన కేసులను గుర్తించారు. గత సంవత్సరం డిసెంబర్‌లో కూడా కొన్ని పిల్లులు బర్డ్ ఫ్లూ తో మరిణించినట్లు చెబుతున్నారు. శాస్త్రీయ బృందం ఈ వైరస్ 2.3.2.1%ఖ% వంశానికి చెందినదిగా గుర్తించింది. ఇది భారతదేశం అంతటా పౌల్ట్రీలో వ్యాప్తికి కారణమైన %ఎ5చీ%1 కి చెందినదని పేర్కొన్నారు. ఈ వైరస్ సోకిన పిల్లులన్నింటిలో అధిక జ్వరం, ఆకలి లేకపోవడం, నీరసం వంటి లక్షణాలు కనిపించాయని, నమూనా సేకరించిన ఒకటి నుండి మూడు రోజుల్లోపు అవి చనిపోతాయని నిపుణుల అధ్యయనంలో పేర్కొన్నారు. పిల్లులలో కనిపించే వైరస్‌లో 27 ఉత్పరివర్తనలు గుర్తించారు. మానవులతో సహా పెంపుడు జంతువులు, అడవి పక్షులు, క్షీరదాలపై నిఘా అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ పక్షులతో పాటు.. జంతువుల్లోనూ విస్తరించడంతో జాగ్రత్త వహరించాల్సిన అవసరం ఉందన్నారు.

వైద్య నిపుణులు ఏమంటున్నారంటే..

'మానవులకు ఈ వైరస్ సోకడం చాలా అరుదు అయినప్పటికీ.. వైరస్ మనుషులకు, మనుషుకు మధ్య వ్యాప్తి చెందేందుకు అనువుగా ఉంటుందనే విషయాన్ని గుర్తించాలి. ప్రస్తుతానికి మనుషులకు ఈ వైరస్ వ్యాప్తి చెందనప్పటికీ.. వైరస్‌లో కొనసాగుతున్న మార్పుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం కనిపిస్తోంది.' అని వైరాలజిస్ట్‌లు చెబుతున్నారు. H5N1 మనుషులకు కొత్త. దానిని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి మనుషులకు లేదు. ప్రస్తుతం పక్షుల నుంచి పక్షులకు వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్.. మనుషుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందేలా పరిణామం చెందితే.. పరిస్థితి ఆందోళనకరంగా ఉంటుంది' అన్నారు.


# మైతీలు వెనక్కి తగ్గారా ?




**ఇంఫాల్ :** మైతీ వర్గానికి చెందిన అరంబై తెంగోల్ సభ్యులు.. మణిపూర్ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు.. ఇవాళ ఆయుధాలను సరెండర్ చేశారు. ఈనెల 25వ తేదీన గవర్నర్ భల్లాతో జరిగిన మీటింగ్ తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే. హింసాత్మకంగా మారిన ఆ ఘర్షణల్లో వందల సంఖ్యల జనం మరణించారు. రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది. కంగ్‌పోప్కీ, ఇంఫాల్ ఈస్ట్, బిష్ణుపుర్, తౌబాల్, ఇంఫాల్ వెస్ట్, కాక్‌చింగ్ జిల్లాల్లో ఆయుధాలను అప్పగించారు. ప్రభుత్వ దళాల నుంచి అక్రమంగా లూటీ చేసిన ఆయుధాలను వారం రోజుల్లోగా సరెండ్ చేయాలని ఫిబ్రవరి 20వ తేదీన రాష్ట్ర ప్రజల్ని గవర్నర్ కోరారు. ఈ నేపథ్యంలో అరంబై తెంగోల్ గ్రూపు సభ్యులు ఇవాళ ఆయుధాలను అప్పగించారు. ఆయుధాలను సరెండర్ చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం తెలిపింది. తమ షరతులకు అంగీకరిస్తే ఆయుధాలు సరెండర్ చేస్తామని మైతీ గ్రూపు పేర్కొన్నది. ఆ సంస్థ పీఆర్వో రాబిన్ మాన్‌గంగ్ కవైరక్‌పార్.. గ్రూపు తరపున గవర్నర్‌ను కలిశారు. ఆయుధాల అప్పగింతకు గడవు వెల్లడించలేదు.

గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది. మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. మైతీ తెగలకు ఎస్టీ హోదా ఇవ్వాలన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ.. 2023 మే నెలలో మణిపూర్‌లో భారీ ప్రదర్శన జరిగింది. ఆ తర్వాత ఆ రాష్ట్రంలో ఊచకోత ప్రారంభమైంది. కుక్కీ గిరిజనుల్ని నిర్దాక్షిణ్యంగా చంపినట్లు అరంబై తెంగోల్‌పై ఆరోపణలు వచ్చాయి. మణిపూర్‌లో హింస చోటుచేసుకున్న సమయంలో.. అరాచక శక్తులు .. పోలీసు స్టేషన్లు, ఔట్ పోస్టుల వద్ద ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. లూటీ అయిన ఆరు వేల ఆయుధాల్లో ఇప్పటి వరకు 2500 ఆయుధాలు మాత్రమే సరెండర్ చేశారు. రెండు వర్గాల హింసలో 260 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 వేల మంది నిరాశ్రయులయ్యారు. మైతీలు హిందూ కులస్థులు. వాళ్లు ఎక్కువ శాతం ఇంఫాల్ లోయ ప్రాంతాల్లో నివసిస్తుంటారు. కుక్కీల్లో ఎక్కువ శాతం క్రైస్తవులు ఉన్నారు. వాళ్లు కొండల్లో జీవిస్తుంటారు. అయితే రెండు వర్గాల ప్రజల మధ్య ఇప్పుడు బలోపేతమైన బఫర్ జోన్లను ఏర్పాటు చేశారు

# ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి



**న్యూఢిల్లీ:** మహా కుంభమేళా సందర్భంగా పూజల్లో ఏదైనా లోపం ఉంటే గంగా, యమునా, సరస్వతి మాతలు క్షమించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రార్థించారు. అలాగే, ఏర్పాట్ల విషయంలో లోపాలున్నా, భక్తులెవరైనా అసౌకర్యానికి గురైనా మన్నించాలని కోరారు. మహా శివరాత్రి పండుగ రోజున కుంభమేళా ముగిసింది. 45 రోజుల పాటు జరిగిన ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో 66 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగిసిన నేపథ్యంలో నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. భారతీయుల ఐక్యతకు ఈ కుంభమేళా నిదర్శనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు విదేశాల నుండి కూడా భక్తులు తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగించడం సులువైన విషయం కాదని ఆయన అన్నారు. అన్ని సవాళ్లను అధిగమించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని ప్రశంసించారు. ఈ ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'మహా కుంభమేళా పరిపూర్ణమయ్యింది. ఏకత్వాన్ని చాటే ఈ మహాయజ్ఞం సుపంపన్నమయ్యింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా 140 కోట్ల దేశ ప్రజల ఆధ్యాత్మిక చింతనకు ఆలంబనగా నిలిచింది. ఇంతటి భారీ కార్యక్రమంలో తాము భక్తులకు సేవలు అందించడంలో విఫలమైతే క్షమాపణలు' అని ప్రధాని మోదీ మహాకుంభ్ ముగిసిన సందర్భంగా తన బ్లాగ్‌లో రాశారు.

### ఐక్యతకు ప్రతీక

మహాకుంభ్‌కు సంబంధించి మోదీ ఈ బ్లాగ్‌లో పలు విషయాలు ప్రస్తావించారు. 2024, జనవరి 22న తాను అయోధ్యలోని రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో దేవుని భక్తితో కూడిన దేశభక్తి గురించి మాట్లాడానని బ్లాగ్ మొదట్లో ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాకు దేవుళ్లు, దేవతలు తరలివచ్చారు. సాధువులు, మహాత్ములు, పిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషులా ఇలా అందరూ కలసివచ్చారు. కుంభమేళా నేపథ్యంలో దేశంలోని చైతన్యశక్తిని మనమంతా చూశాం. ఈ మహా కుంభమేళా ఐక్యతకు ప్రతీక. ఈ పండుగ 140 కోట్ల దేశవాసుల నమ్మకానికి ఆలంబనగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు.

### ఆశ్చర్యపోయిన ప్రపంచం

గత 45 రోజులుగా ప్రతిరోజూ, దేశంలోని ప్రతి మూల నుండి లక్షలాది మంది సంగమతీరం వైపు ఎలా కదులుతున్నారో చూశాను. గంగా, యమున, సరస్వతి నదుల సంగమంలో స్నానం చేస్తున్నప్పుడు ప్రతి భక్తునిలోనూ ఉత్సాహం శక్తి, విశ్వాసం తొణికిసలాడింది. ప్రయాగ్‌రాజ్ లో జరిగిన ఈ మహా కుంభమేళా ఆధునిక యుగంలోని విధాన నిపుణులకు ఒక కొత్త అధ్యయన అంశంగా మారింది. యావత్ ప్రపంచంలో ఇంత పెద్ద ఉత్సవం ఎక్కడా జరగనే లేదు. దీనికి సమానమైన ఉదాహరణ మరొకటి లేదు. ఒకే నది ఒడ్డున, త్రివేణి సంగమం తీరంలో కోట్లాది మంది స్నానం చేయడాన్ని చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఈ కోట్లాది మందికి అధికారిక ఆహ్వానం లేదు.. ముందస్తు సమాచారం కూడా లేదు. అయినా మహా కుంభమేళాకు తరలివచ్చారు. పవిత్ర సంగమంలో స్నానం చేసి గంగామాత ఆశీర్వాదాలు అందుకున్నారు. వీటికి సంబంధించిన దృశ్యాలను ఎప్పటికీ మరిచిపోలేను. సంతృప్తితో నిండిన ఆ భక్తుల ముఖాలే నిత్యం కనిపిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

### కొత్త రికార్డులు

మహా కుంభమేళాలో స్నానం చేసేందుకు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నవారి సంఖ్య కొత్త రికార్డులను సృష్టించింది. కుంభమేళా నుండి తిరిగి వెళ్లినవారు వారితో పాటు ఈ పుణ్య జలాలను తమ ప్రాంతాలకు తీసుకువెళ్లి, లక్షలాది మంది చేత కుంభస్నానం చేయించారు. ఇది గత కొన్ని దశాబ్దాలలో ఇంతకు ముందెన్నడూ జరగని ఉదంతం. ప్రయాగ్‌రాజ్‌కు ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. అధికారులు మునుపటి కుంభమేళా అనుభవాల ఆధారంగా నూతన ప్రణాళికను రూపొందించారు. అమెరికా జనాభాకు దాదాపు రెట్టింపు జనాభా ఈ ఐక్యతా కుంభమేళాలో పాల్గొని స్నానాలు చేశారు.

### దేశంలోని ప్రతీ భక్తుడూ భాగస్వామి

ఈ మహా కుంభమేళా భారతదేశ జాతీయ చైతన్యాన్ని బలోపేతం చేసింది. 144 ఏళ్ల తర్వాత జరిగిన ఈ మహా కుంభమేళా భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇది అభివృద్ధి చెందిన భారతదేశం అందించిన సందేశంగా నిలిచింది. దేశంలోని ప్రతి భక్తుడు ఈ మహా యాగంలో భాగస్వామి అయ్యాడు. భారతదేశం అందించిన ఈ మరపురాని దృశ్యం కోట్లాది మందిలో ఆధ్యాత్మికతను పెంపొందించింది. నాడు బాలుడి రూపంలో శ్రీకృష్ణుడు తన తల్లి యశోదకు తన నోటిలో విశ్వాన్ని చూపించాడు. అదేవిధంగా ఈ మహా కుంభ్ ప్రపంచానికి భారతీయులు అపార శక్తి రూపాన్ని చూపింది.

## ఎడతెగని హిమపాతం..
## స్కూళ్లు, కాలేజీలు మూసివేత




**సిమ్లా:** హిమాచల్ ప్రదేశ్‌ను హిమపాతం ఇంకా వీడటం లేదు. లాహౌల్ స్పితి జిల్లాలో ఎడతెగని రీతిలో భారీగా మంచు కురుస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో గత రెండు రోజుల నుంచి అడపాదడపా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. భారీగా మంచు పడుతున్న నేపథ్యంలో లాహౌల్ స్పితి జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలను మూసివేయాలని రాష్ట్ర విద్యాశాఖ అదేశాలు జారీ చేసింది. గడచిన మూడు రోజులుగా లాహౌల్ స్పితిలో హిమపాతం కురుస్తోంది. నేడు (గురువారం) సిమ్లాలో తేలికపాటి వర్షం కుర్తుస్తోంది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం మనాలి సమీపంలోని ధుండిలో కొండచరియలు విరిగిపడిన కారణంగా, లేహ్ మనాలి హైవేను మూసివేశారు. దీంతో మనాలిలోని సోలాంగ్ వ్యాలీని దాటి ముందుకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. అటల్ టన్నెల్ దక్షిణ, ఉత్తర పోర్టల్‌లలో రెండు అడుగుల ఎత్తున మంచు పేరుకుపోయింది. ఇటువంటి పరిస్థితిలో స్థానికులు తమ ఇళ్లలోనే ఉండాలని, బయటకు రావద్దని అధికారులు సూచించారు. ధర్మశాలలో భారీ వర్షం కారణంగా పోలీసు నియామక ప్రక్రియను మార్చి 9కి వాయిదా వేశారు. వాతావరణ శాఖ(%వీవ్వశీతీశ్రీశీస్త్రఱషఘశ్రీ ఐవజూఖతీఎవత్%) తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోహ్తాంగ్ పాస్ వద్ద దాదాపు రెండున్నర అడుగుల మేరకు మంచు కురిసింది. ఈ కారణంగా ఫిబ్రవరి 19 నుండి లాహౌల్ స్పితికి హెచ్‌ఆర్‌టీసీ బస్సు సర్వీసులను నిరవధికంగా నిలిపివేశారు. ఫిబ్రవరి 26- 28 మధ్య భారీ వర్షాలు/హిమపాతం సంభవించే అవకాశం ఉన్నందున హిమాచల్ ప్రదేశ్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## పాకిస్థాన్‌కు అంత సీన్ లేదు



జమ్మూకశ్మీర్ లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందంటూ పాకిస్థాన్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి (ఐరాస) మానవ హక్కుల మండలి సమావేశంలో పాక్ ప్రతినిధి, ఆ దేశ మంత్రి అజం నజీర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ లో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆయన ఆరోపించారు. దీనిని తీవ్రంగా ఖండించిన భారత రాయబారి క్షితిజ్ త్యాగి.. ప్రజాస్వామ్యం విషయంలో భారత్ కు చెప్పేంత సీన్ పాక్ కు లేదని కొట్టిపారేశారు. అంతర్జాతీయ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ నీతి వాక్యాలు వల్లించడం మానుకోవాలని హితవు పలికారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాల వల్ల దశాబ్దాలుగా దెబ్బతిన్న జమ్మూకశ్మీర్, లద్దాఖ్ లలో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని క్షితిజ్ త్యాగి చెప్పారు. ఆ రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చిచెప్పారు. మానవ హక్కుల ఉల్లంఘనకు, మైనారిటీలపై వేధింపులకు పేరొందిన పాకిస్థాన్ ఈ విషయంలో ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదమని అన్నారు. భారత్ కే కాదు మరే దేశానికీ సలహాలు ఇచ్చే స్థాయి పాకిస్థాన్ కు లేదన్నారు. భారత్ పై అర్థంపర్థంలేని ఆరోపణలు చేయడం మానేసి తమ దేశంలో పరిస్థితిని చక్కదిద్దడంపై, ప్రజలకు సుపరిపాలన అందించడంపై దృష్టిపెట్టాలని త్యాగి హితవు పలికారు.

## అలాంటి వారిని ఉరితీయాలి..
## పూణే దారుణంపై డిప్యూటీ సీఎంలు
## ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్

**ముంబై:** మహారాష్ట్ర పూణేలోని ఓ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో దారుణం జరిగింది. నిలిపి ఉన్న బస్సులో నిందితుడు.. యువతిపై దారుణానికి ఒడిగట్టాడు . ఈ దుర్ఘటనపై మహారాష్ట్ర అధికార శివసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధినేత డిప్యూటీ సీఎం అజిత్ పవార్‌లు ఈ తరహా దారుణాలకు పాల్పడే నిందితుల్ని ఉరితీయాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. బస్సులో జరిగిన దుర్ఘటనపై మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ తరుణంలో శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి చెందిన పార్టీ నేతలు గురువారం స్వర్‌గేట్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన బాట పట్టారు. మహా ప్రభుత్వం మహిళల భద్రత కంటే ఉచితాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ తరుణంలో బస్సు దుర్ఘటనపై ఏక్‌నాథ్ షిండే స్పందించారు. పుణే ఘటన చాలా దురదృష్టకరం. నిందితులు ఎవరైనా ఉపేక్షించబోం. అలాంటి వారిని ఉరితీయాలి'అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు అజిత్ పవార్ సైతం దారుణంపై మీడియాతో మాట్లాడారు. స్వర్గేట్ బస్ స్టేషన్‌లో జరిగిన అత్యాచార ఘటన అత్యంత దురదృష్టకరం, బాధాకరం, అవమానకరమైనది. నిందితుడు చేసిన నేరం క్షమించరానిది. ఇలాంటి నేరస్తులకు మరణశిక్ష తప్ప మరొకటి ఉండదు. దారుణంపై సమాచారం అందుకున్న వెంటనే నిందితుల్ని అరెస్ట్ చేయాలని పూణే పోలీసు కమిషనర్‌ను ఆదేశించినట్లు చెప్పారు.

### ఇంటికి వెళ్లేందుకు.. బస్సు కోసం ఎదురు చూస్తూ

పూణేలోని నిత్యం రద్దీగా ఉండే స్వర్గేట్ బస్టాండ్‌లో యువతిపై నిందితుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. సతారా జిల్లాలోని ఫల్తానా ప్రాంతానికి చెందిన యువతి మంగళవారం తెల్లవారుజామున పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలో ఉన్న స్వర్గేట్ బస్టాండ్‌లో బస్సు కోసం వేచిచూస్తోంది. అసలే ఆలస్యం అవుతుంది. బస్సులు కనిపించడం లేదని యువతి ఆందోళనకు గురైంది. ఆ సమయంలో బాధితురాలికి సమీపంలో దత్తాత్రేయ రాందాస్ గాడే (36) కనిపించాడు. బస్సులు రాకపోకల గురించి ఆరా తీసింది. సమీపంలో ఓ ఉన్న బస్సును చూపిస్తూ.. ఆ బస్సు మీ ఊరు వెళుతుందని నమ్మించే ప్రయత్నించాడు. ప్లాట్‌ఫారమ్ మీదకు రావాల్సిన బస్సు ఆక్కడ ఎందుకు ఆగి ఉంది? ఆగి ఉంటే లైట్లు ఎందుకు ఆర్పేశారు? అని ఇలా ప్రశ్నించింది. దీంతో గాడే.. బస్సులో ప్రయాణికులు ఉన్నారని, అందరూ నిద్రలో ఉండడం వల్ల లైట్లు ఆర్పేశారు. కావాలంటే మీరే చూడండి అంటూ యువతిని నమ్మించాడు. గాడే మాటల్ని నమ్మిన యువతి బస్సు దగ్గరికి వెళ్లింది. ప్రయాణికులు ఉన్నారా? లేరా? అని చూసేందుకు బస్సు డోర్ ఓపెన్ చేసింది.

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలి



**హైదరాబాద్:** పెండింగ్‌లో ఉన్న పలు ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవాళ(గురువారం) సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో ఎమ్మార్ ప్రతినిధుల సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీలో ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ పాల్గొన్నారు.

**ఆ ఒప్పందాల్లో అక్రమాలు..**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి హాజరయ్యారు. వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ ప్రతినిధులు కోరారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయికు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హొటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుందని గుర్తుచేశారు. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి చీఫ్ సెక్రెటరీ సారథ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసిందని వివరించారు.

**ఓ కమిటీ ఏర్పాటు చేయాలి..**

మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రెటరీ నేతృత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించగా, వారి ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ వారితో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఈ ప్రమాదం.. గత ప్రభుత్వ వైఫల్యమే

-మొదటిపేజీ తరువాయి

చూసేందుకు అనుమతి ఇస్తున్నాం. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న మాకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. వాళ్ల హయాంలో 1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టి నామమాత్రపు పనులు చేశారు. వారి హయాంలోనే నీటి పారుదల శాఖ నిర్వీర్యం అయ్యింది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరు కూడా పరామర్శకు రాలేదు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దేవాదులలో ఏడుమంది చనిపోతే, అస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయి. హరీష్ ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడారా?, ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేకున్న పరిస్థితి. ఇప్పుడు ఇక్కడకి వచ్చి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. గతంలో శ్రీశైలం పవర్ ప్లాంటులో అగ్ని ప్రమాదం జరిగి ఆరుగురు ఉద్యోగులు మృత్యువాత పడితే కేసీఆర్ వెళ్లి చూడలేదని విమర్శించారు. పాలమూరు పంప్‌హౌస్‌లో ప్రమాదం జరిగినప్పుడు కూడా ఆరుగురు చనిపోయారని, అప్పుడూ స్పందించలేదని అన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది భక్తులు చనిపోతే కేసీఆర్ వెళ్లలేదని విమర్శించారు. మాసాయిపేట రైలు ప్రమాదంలో చిన్నారులు చనిపోయినప్పుడు కూడా ఆయన పరామర్శించలేదని పేర్కొన్నారు. కానీ, ఇప్పుడు మాత్రం హరీశ్ రావు ప్రమాదం జరిగిన చోటుకు వచ్చి రాజకీయం చేయాలని చూశారని ధ్వజమెత్తారు. హరీశ్ రావుకు అనుభవం ఉంటే పదేళ్లలో ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. సొరంగంలో నిపుణుల చర్యలకు ఇబ్బంది కాకూడదని అందరినీ లోనికి పంపించడం లేదని వెల్లడించారు. బురద తొలగింపు పనులు జరుగుతున్నట్లు



చెప్పారు.

దేవాదులలో ఏడు మంది చనిపోతే.. ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయి హరీష్ రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడావా..ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేకున్న పరిస్థితి.ఇక్కడికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. పాలమూరు రంగారెడ్డి లో 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నిరంది ఇవ్వలేదు. ఎస్ఎల్బీసీకి కరెంట్ కట్ చేస్తే డి ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయి అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నాడు ఏమి చేశాడు. నాకు హెలికాప్టర్ లో తిరగాలి అన్న షోకు లేదు.. నేను ఓ పైలట్ ను. భారతదేశంలో టన్నెల్ ప్రమాదాలలో అత్యంత నిపుణులను కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా మా ప్రభుత్వం సహి చర్యలు నిర్వహించింది. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు ప్రత్యేక అబద్ధాలు ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాను' ' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# రేవంత్.. మెట్రో అడ్డుకున్నట్టు నిరూపించే దమ్ముందా?

-మొదటిపేజీ తరువాయి

మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారని.. ఇలాంటి బెదిరింపులకు తాను భయపడనని హెచ్చరించారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు అయినా తాను అడ్డుకున్నట్లు రుజువు చూపించాలని రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు. చేతకాని, దమ్ములేని సీఎం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మెట్రోకు సంబంధించి మొన్న ప్రతిపాదనలు పంపారని గుర్తుచేశారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఏమాత్రం అవగాహన లేకుండా దుందుడుకు వైఖరితో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మెట్రో కోసం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఒక్క పైసా లేదని.. ఆ నెపం తన మీదకు నెడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి సీఎం ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరమని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి గాలి మాటలు. బెదిరింపు రాజకీయాలకు నేను భయపడను. నేను మెట్రోను అడ్డుకున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నిజంగా రేవంత్‌కు దమ్ము, ధైర్యం ఉంటే ఇది



నిరూపించాలి. ఇలాంటి బ్లాక్ మెయిల్ రాజకీయాలను మానుకోవాలి. సీఎం స్థాయి వ్యక్తి అవగాహన లేక మాట్లాడుతున్నారు. ఇలాంటి వ్యక్తి తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో.. ప్రధాని నరేంద్ర మోదీని అడిగి.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రజలకు హామీలు ఇచ్చారా?. హామీల, పథకాల అమలు విషయంలో మాపై తోసేసి చేతులు దులుపుకుంటున్నారు. దమ్ములేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పథకాలకు అవసరమైన వనరులు సమకూర్చుకోవాల్సిన బాధ్యత సీఎంకు లేదా?. ప్రధానికి కాగితం ఇవ్వగానే పనులు అయిపోతాయా? అని ప్రశ్నించారు.

**సీఎం రేవంత్ రెడ్డి కి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్**

అంతకుముందు, ప్రధానితో సమావేశానంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'హైదరాబాద్‌లో మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు. తన మిత్రుడు కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు చేస్తే రేవంత్‌రెడ్డికి పేరొస్తుందనే అలా చేశారు. నాకు రాష్ట్ర ప్రయోజనాల కంటే పేరు ముఖ్యం కాదు. కావాలంటే అనుమతులు, నిధులు తెప్పించి ఆ పేరును కిషన్‌రెడ్డినే తెచ్చుకోమనండి. నేను కూడా ఆయన పేరే ఊరూరా ప్రచారం చేస్తా. సన్మానిస్తాం అన్నారు. అలాగే, తెలంగాణ అభివృద్ధికి అవసరమైన ఐదు ప్రాజెక్టులకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విన్నవించాం. వాటికి అనుమతులు, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లదే. లేకపోతే వారిద్దరూ గుజరాత్‌కో.. ఇంకో రాష్ట్రానికో వెళ్లిపోవాలి. తెలంగాణలో వారికి తిండి దండగ' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# శివా..శివా.... పూజ చేసుకొని వచ్చేసరికి ..మాయం

**నిజామాబాద్ :** మహా శివరాత్రి వేళ భక్తులు ఆలయాల దారి పడితే, దొంగలు మాత్రం భక్తుల ఇంటి దారి పట్టారు. కేవలం రెండు గంటల వ్యవధిలో మూడు గృహాలలో పట్టపగలు చోరీకి పాల్పడడం సంచలనంగా మారింది. శివరాత్రికి శైవక్షేత్రాలలో పూజలు నిర్వహించేందుకు భక్తులు వెళ్లిన సమయంలో అపరిచితులు గృహాలలోకి ప్రవేశించి డ్యూటీ చేశారు. ఈ చోరీలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.లోని ఏకశిలా నగర్ పెద్దమ్మ గుడి, గంగస్థాన్, ఆర్టీసీ కాలనీలలో బుధవారం చోరీ జరిగింది. మొత్తం 3 గృహాలలోకి ప్రవేశించిన అపరిచితులు నగదుతో పాటు, బంగారు నగలను చోరీ చేసినట్లు తెలుస్తోంది. మహా శివరాత్రి కావడంతో 3 గృహాలకు తాళాలు వేసి ఇంటి యజమానులు దగ్గర లోని శివాలయానికి పూజలు నిర్వహించేందుకు వెళ్లారు. ఇదే తగిన సమయం అనుకున్న వారు పట్టపగలు 3 గృహాల తాళాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. ఏకశిలా నగర్ పెద్దమ్మ గుడి సమీపంలో గల ఓ ఇంట్లో చొరబడి రూ. 60 వేల నగదు, గంగస్థాన్ లో గల ఇంటిలో 25 తులాల బంగారు నగలు, ఆర్టీసీ కాలనీలో గల ఓ ఇంటిలోకి ప్రవేశించి 4 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు సమాచారం. ఈ మూడు చోరీలు ఒకే తరహాలో జరగడంతో, ఒకే ముఠా చోరీలకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.పూర్తి చేసుకొని తమ ఇళ్లకు వచ్చిన యజమానులు తాళాలు పగలగొట్టి ఉండడాన్ని గమనించి షాక్ కు గురయ్యారు. ఆ తర్వాత దొంగలు పడినట్లు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. అలాగే చోరీకి గురైన సొమ్ము గురించి ఇంటి యజమానుల ద్వారా వివరాలు ఆరా తీశారు. స్థానికంగా గల సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి ద్విచక్ర వాహనంపై దొంగలు వచ్చి లూటీ చేసినట్లు గుర్తించారు. పట్టపగలు చోరీలు జరగడంతో పోలీసులకు దొంగలు ఛాలెంజ్ విసిరినట్లుగా భావించవచ్చు. సాధ్యమైనంత త్వరగా దొంగలను అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని ఇంటి యజమానులు కోరుతున్నారు.సీసీ కెమెరాలలో గల ఫుటేజ్ ఆధారంగా పోలీసులు ఇప్పటికే దొంగల కోసం వేట మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే శివరాత్రి కావడంతో పోలీసులు ఆలయాల బందోబస్తు విధుల్లో ఉన్న సమయం అనుకూలంగా మార్చుకొని చోరీలు జరిగినట్లు తెలుస్తోంది. పోలీసులు క్లూస్ టీమ్ ద్వారా కూడా ఆధారాలు సేకరించి, సాధ్యమైనంత త్వరగా వారిని పట్టుకొనేందుకు గాలింపు చేపట్టారు. కేవలం రెండే రెండు గంటల వ్యవధిలో చోరీలు జరిగినట్లు గుర్తించిన పోలీసులు కూడా షాక్ కు గురయ్యారు. ఇంత ఫాస్ట్ గా చోరీలకు పాల్పడిన వారు తప్పక చోరీలు చేయడంలో టాలెంట్ ఉన్న వారేనని స్థానికులు భావిస్తున్నారు.

## తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

-మొదటిపేజీ తరువాయి

చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ, హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి కచ్చితంగా తెలియదు.. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగింది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## రాజకీయాలు చేయడం కోసం వెళ్లారా?'

**హైదరాబాద్:** ఎస్ఎల్బీసీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతల తీరు చూస్తుంటే వారు రాజకీయాలు చేయడం కోసమే అక్కడకు వెళ్లినట్లు ఉందని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ఎస్ఎల్బీసీ ఘటనను ప్రకృతి విలయలాగా చూడాలి కానీ రాజకీయాలు చేస్తామనడం సరైంది కాదన్నారు. 'హరీష్ రావు రాజకీయాలు చేయడం కోసం ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదాన్ని వాడుకోవడం నిజంగా సిగ్గుచేటు. ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే జరిగింది. కాళేశ్వరం టన్నెల్ కూలినప్పుడు ప్రాణ నష్టం జరిగింది.. మీరు ప్రతిపక్షాలకు అనుమతి ఇచ్చిన చరిత్ర లేదు. మేము పోయి రాజకీయం చేయలేదు. శ్రీశైలంలో పవర్ హౌస్ పెయిల్ అయినప్పుడు ఆ జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని, మల్లు రవిని పోనియ్యలేదు. మీరు పర్మిషన్ అడగకున్నా %ంశ్రీఎ౩% కి పోతం అంటే పోనిచ్చినం. హరీష్ రావు రెస్క్యూ టీమ్ కు సలహాలు ఇవ్వనక్కర్లేదు. అక్కడ ఏజెన్సీలు పని చేస్తున్నాయి. ఎనిమిది మంది కుటుంబాలను ఎలా ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. రెస్క్యూ ను ప్రభ్వుం రిజాల్వ్ చేస్తుంది' అని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## ఆరు రోజులైనా ఇప్పటికీ రాలేదు రేవంత్ రెడ్డి..

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వలేదు. సహాయ చర్యలకు ఇబ్బంది అవుతుందని ఇన్ని రోజులు రాలేదు. ప్రజాప్రతినిధులం మంత్రిని కలవకూడదా..? ప్రమాదానికి సంబంధించిన విషయాల గురించి మాట్లాడకూడదా..? ఇదెక్కడి ప్రజా పాలన..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు నిలదీశారు. ఆరు రోజుల తర్వాత తీసింది కేవలం తట్టెడు మట్టి మాత్రమే. 8 మంది ప్రాణాలు కాపాడటం పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా..? కాంగ్రెస్ సర్కార్ అవినీతి, నిర్లక్ష్యంతో 15 నెలల్లోనే 4 ప్రాజెక్టులు కూలిపోయినయ్. ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికుల ప్రాణాలు కాపాడే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆరు రోజులైనా ఇప్పటి వరకు సరైన డైరెక్షన్ లేదు. మంత్రులు పొద్దున వస్తున్నారు.. సాయంత్రం పోతున్నారు.. ఎస్ఎల్బీసీ టన్నెల్ ఏమైనా టూరిస్ట్ ప్లేసా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక ఉన్న ప్రాజెక్టులను కాపాడలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీ ప్రభుత్వం అక్రమంగా కృష్ణా జలాలు తరలించుకుపోతోంది. మన నీటిని ఏపీ తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం ఆపడం లేదు. గోదావరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి నోరెత్తడం లేదు. కృష్ణా జలాలపై మేము నిలదీసిన తర్వాత కేఆర్ఎంబీ వద్దకు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## పోలింగ్ ముగిసింది.. గెలిచేదెవరు..



**హైదరాబాద్ :** తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసింది. మార్చి3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను లెక్కిస్తారు. బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహించడంతో ఫలితాలు వెల్లడించడానికి రెండు నుంచి మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. మొత్తం మూడు స్థానాలకు పోలింగ్ జరిగినప్పటికీ.. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం అందరిదృష్టి ఆకర్షిస్తోంది. మొత్తం 56 మంది అభ్యర్థులు ఇక్కడి నుంచి పోటీలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీతో పాటు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మధ్య తీవ్రపోటీ జరిగింది. ఎవరు గెలిచినా మూడో ప్రాధాన్యత ఓటుతోనే గెలిచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 56 మంది అభ్యర్థులు ఉన్నా.. నాలుగు, మూడు స్థానాల్లో నిలిచే అభ్యర్థుల ఎలిమినేషన్ ప్రక్రియతోనే విజేత తేలే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇంతకీ పోలింగ్ ముగిసింది. విజేత ఎవరనేదానిపై ఎవరి అంచనాలు వారివి. ఓటింగ్ సరళి ఆధారంగా ఎవరికి విజయవకాశాలు ఎక్కువుగా ఉన్నాయో తెలుసుకుందాం.

**గెలుపు అవకాశాలు ఎవరికంటే..**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటినుంచి బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ ప్రచారం నిర్వహించింది. బీజేపీ అభ్యర్థిగా అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి పోటీచేశారు. ఈ ఇద్దరూ విజయంపై ధీమాగా ఉన్నారు. పార్టీ కేడర్‌తో పాటు ఆర్థికంగా బలవంతులు కావడంతో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉండటం తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ అంచనా వేస్తున్నాయి. అదే సమయంలో బీఎస్పీ మద్దతుతో పోటీలో ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం పట్టభద్రులు తనను గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసినప్పటికీ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు ఎవరివైపు మొగ్గుచూపారనేది ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. తుది ఫలితం ఎలాఉన్నా.. మొదటి మూడు స్థానాల్లో మాత్రం నరేందర్ రెడ్డి, అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ నిలిచే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ ముగ్గురిలో రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లు అధికంగా పొందిన అభ్యర్థి విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో బీసీ వాదం గట్టిగా వినిపించింది. బీసీ సామాజికవర్గానికి చెందిన పట్టభద్రులు తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని డిసైడ్ అయితే మాత్రం ప్రసన్న హరికృష్ణ మొదటి లేదా రెండో ప్రాధాన్యత ఓటుతో గెలిచే అవకాశం ఉంది. కాంగ్రెస్ టికెట్ ఆశించి.. టికెట్ రాకపోవడంతో బీఎస్పీ నుంచి బరిలోకి దిగిన ప్రసన్న హరికృష్ణ వైపు పట్టభద్రులు మొగ్గుచూపారనే ప్రచారం ఎక్కువుగా జరుగుతోంది. ప్రధానపోటీ మాత్రం బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, ప్రసన్న హరికృష్ణ మధ్య ఉండొచ్చని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి మూడోస్థానానికి పరిమితమయ్యే ఛాన్స్ ఉందనే చర్చ జరుగుతోంది.

**రెండో ప్రాధాన్యత ఓటుతో..**

ప్రసన్న హరికృష్ణ ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ సానుభూతిపరుడిగా ఉన్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఆయన అధికారపార్టీ వైపే ఉంటారనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్‌లో కొందరు ప్రసన్న హరికృష్ణకు లోపాయికారిగా సహకరించారనే ప్రచారం జరిగింది. దీంతో నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన కాంగ్రెస్ సానుభూతిపరులు తప్పకుండా రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేసే అవకాశం ఉంది. అలాగే అంజిరెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఓటును ప్రసన్న హరికృష్ణకు వేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ నుంచి పోటీచేస్తున్న శేఖర్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఓటర్లలో ఎక్కువమంది ప్రసన్న హరికృష్ణకు రెండో ప్రాధాన్యత ఇచ్చే ఛాన్స్ ఉంది. దీంతో రెండో ప్రాధాన్యత ఓటుతో ప్రసన్న హరికృష్ణ గెలుస్తారనే ప్రచారం గట్టిగా వినిపిస్తోంది.

## సంపాదకీయం

# విద్వేష ప్రసంగాలతో విషప్రచారం

కుల, మత తేడాలకతీతంగా స్నేహం, సౌభ్రాతృత్వం విరాజిల్లిన నేల భారతదేశం. అయితే పాలక పార్టీ బిజెపి ద్వేషపూరిత ప్రసంగాలు ఈ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ దేశ వాతావరణాన్ని విషతుల్యంగా మారుస్తున్నాయి. ఇండియా హేట్ ల్యాబ్ (ఐహెచ్ఎల్) తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2024లో ఈ ధోరణి మరింత విస్తరించింది. ఏప్రిల్ నుంచి జూన్ మధ్య జరిగిన సార్వత్రిక ఎన్నికలు, ఆపై మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి నాయకుల ద్వేషపూరిత ప్రసంగాలు విస్తరించాయి. ఈ నివేదిక కేవలం సంఖ్యలను మాత్రమే వెల్లడించకుండా, ఈ ప్రసంగాల వెనుక ఉన్న వ్యూహాలను, కీలక పాత్రధారులను, వాటి సైద్ధాంతిక ప్రేరణలను కూడా బహిర్గతం చేసింది. 2024 నివేదిక ప్రకారం, ద్వేష ప్రచారంలో బిజెపి, దాని అనుబంధ సంస్థలు ప్రత్యక్షంగా ముడిపడ్డాయి. గత ఎన్నికల్లో ఫ్రింజ్ సంఘాలు మాత్రమే విద్వేష ప్రసంగాలు చేసేవి. కానీ ఈసారి రాష్ట్ర, కేంద్ర స్థాయి నాయకులు స్వయంగా ఈ విష ప్రచారాన్ని నడిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ చేసిన ద్వేషపూరిత ప్రసంగాలను దేశమంతా గమనించింది. దీనివల్ల బిజెపి దేశంలోనే అతి పెద్ద విద్వేష ప్రసంగం ప్రచారకారులుగా మారింది. బిజెపి నాయకులు హాజరైన 340 సమావేశాల్లో 29.2 శాతం విద్వేష ప్రసంగాలు జరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఇది గతేడాదితో పోలిస్తే పెరిగింది. అయినప్పటికీ, బిజెపి కేవలం 50 సంఘటనలకే బాధ్యత వహించింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో బిజెపి చేసిన ద్వేష ప్రసంగాలు మొత్తం 76.7 శాతంగా నమోదు అయ్యాయి. కేవలం బిజెపి మాత్రమేకాదు, విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి), బజరంగ్ దళ్ వంటి హిందూత్వ సంస్థలు కూడా విద్వేష ప్రచారాన్ని మరింత పెంచాయి. వీరు పాల్గొన్న 279 కార్యక్రమాల్లో ద్వేషప్రసంగాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలోని సకల్ హిందూ సమాజ్ 56 ద్వేష ప్రసంగాలను నిర్వహించింది. సురేష్ చవాంకే, కాజల్ హిందుస్తానీ, బిజెపి ఎంఎల్ఎ టి. రాజాసింగ్, నితీష్ రాణే వంటి మతతత్వవాదులు ఈ ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. 2024 ఏప్రిల్ 21న రాజస్థాన్ బన్స్వారాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ముస్లింలను చొరబాటుదారులుగా అభివర్ణిస్తూ, వారు హిందువుల సంపదను దోచుకుంటున్నారని ప్రధాని మోడీ చేసిన ప్రసంగం తీవ్ర ప్రభావం చూపించింది. ఎన్నికల సమయంలో మొత్తం 373 ద్వేషపూరిత ప్రసంగాల ఘటనలు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలు దీని వల్ల అత్యధికంగా ప్రభావితమయ్యాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక్కరే 58 ద్వేషపూరిత ప్రసంగాలు చేశారు. 'ఓట్ జిహాద్', 'ల్యాండ్ జిహాద్' వంటి భయపెట్టే పదాలను పదేపదే ప్రస్తావించారు. యోగి ఆదిత్యనాథ్ 86 ద్వేష ప్రసంగాలు చేశారు. అంటే ప్రతి నాలుగు రోజులకు ఒకటి చొప్పున విద్వేష ప్రచారం జరిగింది. ఈ ప్రసంగాల్లో ప్రధానంగా ముస్లింలు, క్రైస్తవులు లక్ష్యంగా మారారు. బిజెపి ఎన్నికల వ్యూహం పూర్తిగా మత భయాన్ని రెచ్చగొట్టడంపైనే ఆధారపడింది. ప్రధాని మోడీ, అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ లాంటి నాయకులు 'హిందువుల ఆస్తులను బంగ్లాదేశ్ చొరబాటుదారులకు, రోహింగ్యా శరణార్థులకు విరాళంగా ఇస్తారు' అంటూ ప్రతిపక్షాలను దుష్ప్రచారం చేశారు. ఈ ప్రసంగాల ప్రభావంగా మత అల్లర్లు, మూకదాడులు, వ్యవస్థాగత వివక్ష పెరిగాయి. 2024లో ద్వేష ప్రసంగాలు కేవలం బహిరంగ సభలకే పరిమితం కాలేదు. సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా వ్యాప్తి చెందాయి. కొన్ని సెకన్ల వ్యవధిలోనే లక్షలాది మందికి చేరాయి. ఐహెచ్ఎల్ నివేదిక ప్రకారం, 995 ద్వేషపూరిత వీడియోలు ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ట్రాక్ చేయబడ్డాయి. ఒక్క ఫేస్‌బుక్‌లోనే 495 వీడియోలు హోస్ట్ చేయబడ్డాయి. 211 వీడియోలు యూట్యూబ్‌లో కనిపించాయి. బిజెపి నాయకుల 266 మైనారిటీ వ్యతిరేక ద్వేష ప్రసంగాలు బహుళ వేదికలలో ప్రత్యక్ష ప్రసారం అయ్యాయి. మొత్తం 1,165 ద్వేష ప్రసంగాల ఘటనల్లో 1,147 ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నట్లు నివేదిక పేర్కొంది. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి యోగి, ఇతర బిజెపి నాయకులు ద్వేషపూరిత కథనాలను ఎన్నికల ప్రచారంలో ప్రోత్సహించారు. ముస్లింలపై ప్రత్యక్ష హింసకు పిలుపునిచ్చిన 259 ప్రసంగాలు నమోదయ్యాయి. ముస్లిం వ్యాపారాలను బహిష్కరించాలని కోరుతూ 111 ప్రసంగాలు, మసీదులు, ముస్లిం ఇళ్లను ధ్వంసం చేయాలని కోరుతూ 274 ప్రసంగాలు, ముస్లింలపై ఆయుధాలు పట్టుకోవాలని కోరుతూ 123 ప్రసంగాలు జరిగాయని నివేదిక వెల్లడించింది. ఉత్తరాఖండ్‌లో విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన ఆయుధ పూజ కార్యక్రమంలో ఒక వక్త 'హిందువులు కాని వారిని చంపడం మోక్షానికి దారి తీస్తుంది' అని బహిరంగంగా ప్రకటించాడు. గతేడాది ద్వేష ప్రసంగాలు ముస్లింలను మాత్రమే లక్ష్యం గా చేయలేదు. క్రైస్తవ వ్యతిరేకత కూడా పెరిగింది. 115 ద్వేష ప్రసంగాలు క్రైస్తవులను లక్ష్యంగా చేసుకున్నవిగా నమోదు అయ్యాయి. 2024 మార్చిలో అసోంలోని హిందూ జాతీయవాద సంస్థలు క్రైస్తవ పాఠశాలలపై దాడులకు పిలుపునిచ్చాయి. ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రీయ బజరంగ్ దళ్ నాయకులు కాథలిక్ పాఠశాలలపై దాడులు చేయాలని కోరారు. ఈ ద్వేష ప్రచారాల ప్రభావంగా మూకదాడులు, బలవంతపు పునఃమార్పిడి ఘటనలు పెరిగాయి. ఇండియా హేట్ ల్యాబ్ 2024 నివేదిక ఓ భయంకరమైన వాస్తవాన్ని వెల్లడిస్తోంది. ద్వేష ప్రసంగాలు ఉద్దేశపూర్వక రాజకీయ ప్రాజెక్టుగా మారాయి. ముస్లింలను, క్రైస్తవులను అణగదొక్కేందుకు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసేందుకు రూపొందించబడ్డాయి. ఈ ద్వేష ప్రచారం ప్రభావాలు రాబోయే సంవత్సరాల్లో మరింత పెరిగే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది.

# భారతీయతకు నిలువెత్తు నిదర్శనం సివిరామన్



వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించారు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించారు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28-02-1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్న దినాన్ని (నేషనల్ సైన్స్ డేజాతీయ విజ్ఞాన దినోత్సవము) గా భారతదేశంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తిల్లో సర్ సీవీ రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నం లోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాసై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు.

పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు.మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ దైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్యమైనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు.అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్, ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి సైన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్సు రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రోస్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణపై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్సు అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు.

# మానవసేవే మాధవ సేవ అన్నది జయేంద్ర సరస్వతి నినాదం

## గొప్ప ఆధ్యాత్మిక నేత, సాంఘిక సంస్కర్త

## సాంఘిక సంస్కర్త కంచి మఠానికి 69వ పీఠాధిపతి జయేంద్ర సరస్వతి



మానవసేవే మాధవ సేవ అన్నది జయేంద్ర సరస్వతి నినాదం. 1978లోనే శంకర నేత్రాలయం ప్రారంభమైనా జయేంద్ర సరస్వతి పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత సేవలు విస్తృత మయ్యాయి. శంకర నేత్రాలయ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్ తో పాటు కంటి అద్దాలు, భోజనం రవాణా సదుపాయాలను సైతం అందిస్తున్నారు. వైద్యశాలలో రోజుకు 1200 మందికి చికిత్స, 200 మందికి ఆపరేషన్ లు నిర్వహిస్తున్నారు. ఇండియన్ మిషన్ వైద్యశాలలు సైతం జయేంద్ర సరస్వతి ప్రత్యేక చొరవతోనే నిరుపేదలకు వైద్య సేవలను అందిస్తున్నాయి. దక్షిణ భారతంలో ఉన్న ఆరాధనలో పంచభూతాల్లో పృథ్వీక్షేత్రంగా కాంచీపురం అలరారుతోంది. ఈ క్షేత్రంలోని కంచి కామకోటి పీఠానికి విశిష్ట చరిత్ర ది. ది శంకరాచార్య చేతుల మీదుగా ఆవిర్భవించిన ఈ మఠం ద్వారా హిందూ మత సేవలో రెండు దశాబ్దాలకు పైగా జయేంద్ర సరస్వతి నిమగ్నమయ్యారు. భౌగోళికంగా భూమి (కాంచీపురం), ఆకాశం (కడలూరు జిల్లా చిదంబరం), గాలి (చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి), అగ్ని (తిరువణ్ణామలై), నీరు (తిరువన్నైకోయల్) క్షేత్రాలను పిలుస్తుంటారు. వీటన్నింటి సమ్మేళనంతో శ్రీ కంచి కామకోటి పీఠం ఆవిర్భవించినట్టు చరిత్ర చెబుతోంది. ఈ మఠానికి తల భాగంగా శంకరాచార్య వారిని అభివర్ణిస్తుంటారు. క్రీ.శ. 482లో ది శంకర భగవత్పాదచార్య స్వామి ఈ మఠాన్ని నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ కామకోటి పీఠం సంప్రదాయంగా కామాక్షి అమ్మవారిని సూచిస్తుంటుంది. కామకోటి దుర్గాదేవిని సూచిస్తుంది. శ్రీ శంకర భగవత్పాద (శ్రీ శంకరాచార్య) స్వామివారు కంచిలో స్థిరపడుతూ తనకంటూ ఓ సొంత నివాసంగా ఈ మఠాన్ని నెలకొల్పారు. ఆయన అడుగు జాడల్లో శిష్యులైన శ్రీ సురేశ్వరాచార్య సర్వజ్ఞాత్మాన్, సత్యభోదేంద్ర సరస్వతి, జ్ఞానందేంద్ర సరస్వతి, సుధానందేద్ర సరస్వతి వంటి పీఠాధిపతుల నేతృత్వంలో సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో ఈ పీఠం ముందుకు సాగింది. ఇది వరకు ఉన్న 68 మంది పీఠాధిపతులతో పోల్చితే జయేంద్ర సరస్వతి పీఠం పరిరక్షణకు హిందూ ధర్మ ప్రచారంలో విశిష్ఠ సేవల్ని అందించారు. ఆధ్యాత్మికమే కాదు విద్య, వైద్య, సేవా పరంగానూ మఠాన్ని ఉన్నత స్థానానికి తీసుకెళ్ళిన ఘనత ఆయనదే. తమిళనాడులోని తిరువారూర్ జిల్లా ఇరుల్‌నీకి గ్రామంలో 1935 జులై 18న జన్మించిన జయేంద్ర సరస్వతి చిన్న తనంలోనే వేదాభ్యాసం, వివిధ శాస్త్రాల పఠనం పూర్తి చేశారు. స్వామీజీ అసలు పేరు సుబ్రహ్మణ్య మహాదేవ అయ్యర్. తన 19వ ఏట అనగా 1954 మార్చి 22న కంచి శంకర మఠానికి చేరుకుని బాలస్వామిజీగా బాధ్యతలు స్వీకరించారు. అప్పట్లో మఠం బాధ్యతల్లో ఉన్న చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామీజీ ఈయనను తన వారసునిగా శిష్యబృందానికి స్వయంగా పరిచయం చేశారు. 1994లో చంద్రశేఖరేంద్ర స్వామి కన్నుమూశాక జయేంద్ర సరస్వతి ప్రధాన పీఠాధిపతి బాధ్యతలను చేపట్టారు. హిందూ ధర్మ ప్రచారం, కంచి మఠ విస్తరణ, శిష్య పరంపర అభివృద్ధి బాధ్యతలను, సేవా, ధార్మిక కార్యక్రమాల అమలు ఆధ్యాత్మిక ప్రచార కార్యక్రమాలను జయేంద్ర సరస్వతి విస్తృతంగా చేపట్టారు. వివిధ సందర్భాలలో రాజకీయ వివాదాలు, కేసులు చుట్టుముట్టినా వాటిని అధిగమించి శిష్యపరంపరను ఏకతాటిపై నడిచేలా చేశారు. ఆధ్యాత్మిక, విద్య, వైద్య సంబంధ విభాగాల్లో శంకర మఠం ట్రస్ట్‌ను ఎంతో అభివృద్ధి చేశారు. మఠం నిధులతో దక్షిణ భారతదేశంలోని ఎన్నో పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ పనులు చేపట్టారు. విద్యా వ్యవస్థను పేదలకు అందుబాటులోకి తీసుకెళ్లి పేద, మధ్య తరగతి వర్గాలకు ఆరాధ్యనీయుడయ్యారు. కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి శివైక్యం 28 ఫబ్రవరి 2017న చెందరు. గొప్ప ఆధ్యాత్మిక నేత, సాంఘిక సంస్కర్తను మన దేశం కోల్పోయింది. (1935-2017)

కొలనుపాక కుమారస్వామి,
సెల్: 9963720669, వరంగల్

# విజయవంతమైన ఉచిత అన్నదాన కార్యక్రమం





### అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి, ఆమనగల్ ఎస్సై లతో కలిసి అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి.మండలంలోని చెన్నారం మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గుట్ట కింది భాగంలోని మామిడి తోట సమీపంలో చుక్కాపూర్ గ్రామానికి చెందిన జక్కు శ్యామల నారాయణరెడ్డి దంపతులు మరియు వారి కుమారులు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కేంద్రాన్ని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్, ఆమనగల్ ఎస్సై వెంకటేష్ లతో కలిసి కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మాట్లాడుతూ, అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని , అడవి ప్రాంతంలో ఉన్న ఈ మల్లప్ప గుట్ట దేవాలయం సన్నిధిలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని వారన్నారు. ఈ దేవాలయ సమీపంలోని గత పది సంవత్సరాలుగా అన్నదానం, సుమారు 20 సంవత్సరాలుగా తాగునీరును అందిస్తున్నారంటే భగవంతుడు వారిని ఆశీర్వదించినందుకే ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. ఈ దేవాలయ సమీపంలో కనీసం డబ్బులు పెడితే కూడా తినడానికి ఏమి దొరకదని, ఇలాంటి చోట అన్నదానం చేయడం మంచి ఆలోచనని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జక్కు జగత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండల్ రెడ్డి, తలకొండపల్లి మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ సునంద అంజయ్య గుప్తా, చుక్కాపూర్ మాజీ ఎంపీటీసీయాదయ్య,ఖానాపూర్ యాదయ్య గౌడ్, తుమ్మ నరసింహ, యాదగిరి, జనార్దన్ రెడ్డి,జగదీశ్వర్ గుప్తా, రాజలింగం,రాజేశ్వర్ రెడ్డి, కుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకుమార్, రాకేష్, శివరాజు, మరికొంతమంది తదితరులు పాల్గొన్నారు.

# పురాతన శివాలయాన్ని నాగ సాధువులతో ఘనంగ ప్రారంభం

### ప్రారంభంలో పాల్గొన్న వేలాది మంది భక్తులు
### ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మించిన పురాతనమైన శివాలయాన్ని పునర్నిర్మానం చేసి శంభో శి వశంభో శంకర విగ్రహాన్ని నాగ సాధువులచె భక్తులు మరియు ప్రజల మధ్య మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ,మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు వివిధ గ్రామాల ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు నాగర్ కర్నూల్ జిల్లాలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటన



### తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు దారమోని గణేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నేడు నాగర్ కర్నూల్ జిల్లా లో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా జాగృతి నాయకులు దారమోని గణేష్ తెలిపారు. ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నందిని నగర్ లోని తమ నివాసం నుండి బయలుదేరి తుక్కుగూడ, కందుకూర్, ఆమనగల్, కల్వకుర్తి ,తాడూర్, నాగర్ కర్నూల్ మీదుగా సింగోటం దేవాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రత్యేక పూజలు పాల్గొని. తరువాత నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్ లో బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ రంగారెడ్డి జిల్లాల బిఆర్ఎస్ ముఖ్య నేతలు మరియు బిసి సంఘాల నాయకులు పాల్గొననున్నారని దారమోని గణేష్ ప్రకటన తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, యాదయ్య, శివ, విష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

### తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతి విషయం రాజకీయంగా చూడడం విడ్డూరమని అని ఎస్ఎల్బీసీ టన్నెల్ దగ్గరికి బిఆర్ఎస్ నాయకులు రాజకీయం లబ్ది కోసం వెళు_న్నారు, సలహాల కోసం వెళ్ళాలి అనుకుంటే మీ పార్టీలో ముఖ్య నాయకులు మాత్రమే వెళ్లి ఇవ్వొచ్చు మీ సలహాలు, హంగులు, అర్భటాలతో వెళ్లాల్సిన అవసరంఏముంది ,అని ఇప్పటికైన మీరు ముందు ప్రభుత్వం పైన విమర్శలు మానుకొని సలహా సూచనలు చేయండి.అని తల కొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఎస్ఎల్బీసీ టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితీగాప్రయత్నిస్తోంది,ప్రాజెక్టుల నిర్మాణాల్లో, టన్నెల్ తవ్వకాల్లో ప్రమాదాలు, విపత్తులు సంభవించడం అప్పుడు అప్పుడు అనుకోకుండా జరుగుతూనే ఉంటవి,ఈ ఘటనను ఆసరాగా చేసుకొని బీఆర్ఎస్ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు రాలేదు అని కేటీర్ విమర్శించడం విడ్డురంగా ఉంది,అన్నారు. ప్రభుత్వ మంత్రులు 24 గంటలు అక్కడే ఉండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు,సీఎం రావడం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది అని ఉద్దేశంతో రావడం లేదు అని ఆయన అన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



### ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు
### క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సిపి

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 108 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్, గోదావరిఖని లోని సే క్రెడ్ హార్ట్ స్కూల్ మరియు మంచిర్యాల జోన్ పరిధిలో లక్షెట్టిపేట లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ శ ఎం. శ్రీనివాస్ క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికలు జరుగుతున్న తీరును పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 560 మందితొ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమస్యత్మక ప్రాంతాలలో ఇలాంటి అవాంఛనియా లేకుండా ముందస్తు జాగ్రత్తలు , భద్రతా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయి రిసెప్షన్ సెంటర్ చేరేవరకు పట్టిస్తా భద్రత రోడ్డు బందోబస్తు వేయడం జరిగిందని తెలిపారు.సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గొడవరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, లక్షెట్టి పేట్ ఎస్ఐ లు ఉన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే




### ఎమ్మెల్యేకికృతజ్ఞతలు తెలిపిన మీరాసిపల్లి రైతులు

**అగ్నిధార న్యూస్ కొత్తకోట వనపర్తి జిల్లా :** ఒక రైతు బిడ్డగారైతు కష్టాలు తెలిసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాటలు పెట్టుకున్నాడని మీరాసిపల్లి రైతులు గురువారం మ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.చాలామంది రైతులు యాసంగి పంట పెద్ద ఎత్తున వరి సాగు వేయడం చూసి, రైతులు నీటి కష్టాలు పడకూడదని ఉద్దేశంతో, ముఖ్యంగా తన నియోజకవర్గంలోని రైతులు నీటి కోసం ఇబ్బంది పడకుండా ఉండాలని, గత కొన్ని రోజుల క్రితం తన నేతృత్వంలో, మంత్రులు ఎమ్మెల్యే తో ఒక బృందంగా ఏర్పడి, కర్ణాటక ముఖ్యమంత్రి దృష్టికి తమ రైతులు వేసిన పంటల గురించి వివరించి, నారాయణపూర్ నుండి జూరాలకు, ఐదు టీఎంసీ నీటిని విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రిని కోరడం జరిగింది, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి మాట ఇవ్వడం జరిగింది, నేడు ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ నుండి జూరాలకు నీటి విడుదల చేయడంతో. భీమా ఫేస్ వన్, ఫేస్ టు ద్వారా పంట పొలాలకు నీరు చేరడంతో పెద్ద ఎత్తున రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన చిన్నారెడ్డి

### మార్చి 2న వనపర్తిలో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి పర్యటన



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా సహా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని వారి నివాసంలో గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేసిన వినతి పత్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వాటిపై నిర్ణయం తీసుకుంటానని చిన్నారెడ్డికి హామీనిచ్చారు. మార్చి 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమలరేవంత్ రెడ్డి వనపర్తిలో పర్యటించనున్నట్లు జిల్లెల చిన్నారెడ్డితెలిపారు. ఈ సందర్భంగా వనపర్తిలో తనతోపాటు విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం కానున్నారని, ఆ తరువాత వనపర్తి జిల్లాలో పలు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనల కార్యక్రమాలలో పాల్గొని అనంతరం జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమాట్లాడుతారని జిల్లెల చిన్నారెడ్డి వివరించారు.

# షార్ట్ సర్క్యూట్‌తో కిరాణ దుకాణం దగ్ధం...

### - రూ.50లక్షల మేర ఆస్తి నష్టం - అర్థరాత్రి గుంజపడుగులో ఘటన





**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో గురు వారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన అగ్నిప్రమాదంలో ఓ కిరాణ దుకాణం పూర్తిగా దగ్ధమైంది. గుంజ పడుగు గ్రామానికి చెందిన ఊదరి శంకర్ అనే వ్యక్తికి చెందిన కిరాణ దుకాణంలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. బుధవారం రాత్రి యధావిధిగా కిరాణ దుకాణం మూసివేసి పక్కనే ఉన్న మరో ఇంట్లో నిద్రించారు. అయితే అర్థరాత్రి సమయంలో కాలిపోతున్న వాసన, చప్పుడ్లు రావడంతో బయటకు వచ్చి చూడగా కిరాణ దుకాణంలో మంటలు వ్యాపించాయని బాధితుడు శంకర్ వాపోయాడు. స్థానికులు సైతం మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో మంథని ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో లీడింగ్ ఫైర్‌మెన్ ఆధ్వర్యంలో డ్రైవర్ కుమారస్వామి, ఫైర్‌మెన్‌లు నరేందర్, హరికృష్ణ, రఘు, సతీష్‌లు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఈ అగ్నిప్రమాదంలో కిరాణ దుకాణ సామగ్రి, ఇంటి సామానులతో పాటు రూ.5లక్షల మేర నగదు కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. ఈ ప్రమాదంలో తనకు రూ.50లక్షల మేర ఆస్తినష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. కాగా సకాలంలో అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పివేయకుంటే పెను ప్రమాదం జరిగేదని పలువురు చర్చించుకుంటున్నారు.

# త్రాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు



### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రానున్న వేసవి కాలంలో రామగుండం నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల అసమర్థ నిర్ణయాల వల్ల వేసవి కాలం రాకముందే రామగుండం నియోజకవర్గంలోని గోదావరి నదిలో నీరు లేక దాదాపుగా పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆరోపించారు . నేటి సమస్య లేకుండా సంబంధిత అధికారులకు అవసరమగు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.. ఎమ్మెల్యే తో పాటు సింగరేణి సంస్థ ఆర్జి-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు...

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

### కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఎల్బీసీ టన్నెల్ దగ్గరికి బిఆర్ఎస్ నాయకులు రాజకీయం లబ్ది కోసం వెళ్తున్నారు, సలహాల కోసం వెళ్ళాలి అనుకుంటే మీ పార్టీలో ముఖ్య నాయకులు మాత్రమే వెళ్లి ఇవ్వొచ్చు మీ సలహాలు, హంగులు, అర్భటాలతో వెళ్లాల్సిన అవసరంఏముంది ,ఇప్పటికైన మీరు ముందు ప్రభుత్వం పైన విమర్శలు మానుకొని సలహా సూచనలు చేయండి.అని విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితీగాప్రయత్నిస్తోంది,ప్రాజెక్టుల నిర్మాణాల్లో, టన్నెల్ తవ్వకాల్లో ప్రమాదాలు, విపత్తులు సంభవించడం అప్పుడు అప్పుడు అనుకోకుండా జరుగుతూనే ఉంటవి,ఈ ఘటనను ఆసరాగా చేసుకొని బీఆర్ఎస్ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు రాలేదు అని కేటీర్ విమర్శించడం విడ్డురంగా ఉంది,ప్రభుత్వ మంత్రులు 24 గంటలు అక్కడే ఉండి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు,సీఎం రావడం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుంది అని ఉద్దేశంతో రావడం లేదు, ముఖ్యమంత్రి ఈ సంఘటన పైన ఎప్పటికి అప్పుడు సమాచారం తెలుసుకుంటూనే ఉన్నాడు. టన్నెల్ వద్ద



గత నాలుగు రోజులుగా పది ఏజెన్సీలు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి టౌన్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, గణేష్ యాదవ్, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బొగ్గు ధర తగ్గించండి

### సింగరేణి సిఅండ్ఎండి కు వినియోగదారులు వినతి

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధరను తగ్గించాలని విద్యుత్తేతర బొగ్గు వినియోగదారులు విజ్ఞప్తి చేశారు. తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు,క్వాలిటీ జీఎంలు,క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశానికి దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొగ్గు వినియోగదారులు సంస్థ చైర్మన్ కు వినతి పత్రం అందజేశారు.సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నామని,తమపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా తమకు ముఖ్యమేనని వినతి పత్రం లో తెలిపారు.సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని తమకు లేదని స్పష్టం చేశారు.బొగ్గు ఆధారిత సిమెంటు,స్పాంజ్,ఐరన్,సిరామిక్స్,ఫార్మా వంటి పరిశ్రమలు ప్రస్తుత క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,తమ పరిశ్రమల మనుగడ,తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వివరించారు.గత




ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు.రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు.పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని,సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియాతో పాటు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని గుర్తు చేశారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు.బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని వారు తేల్చి చెప్పారు.బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు.నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను,సింగరేణి మార్కెట్ ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు.త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం),ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్,ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ,అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి,నవభారత్,ఐటీసీ,ఓరియంట్ సిమెంట్,అల్ట్రా టెక్ సిమెంట్,దివీస్ ల్యాబరేటరీస్,హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రమాదంలో కార్మికుల ప్రాణాలు

### మంత్రులకు పర్యాటక కేంద్రంగా మారిన టన్నెల్

### ఎస్ ఎల్ బి సి టన్నెల్ సందర్శనకు అనుమతి

### నిరాకరణ రోడ్డుపై మాజీ మంత్రులు.

### మాజీ మంత్రి సింగిరెడ్డినిరంజన్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద స్థలిని పరిశీలించడానికి వెళ్లిన బి.ఆర్.ఎస్ బృందాన్ని అడ్డుకోవడంతో హరీష్ రావు,నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,డాక్టర్. లక్ష్మారెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం,సమన్వయ లోపంతో అమాయకులైన 8మంది కార్మికుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని వారి పట్ల కుటుంబ సభ్యులు,ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం మాత్రం మీన మేషాలు లెక్కిస్తూ నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు టన్నెల్ లో చిక్కుకొని 6రోజులు గడుస్తున్న సహాయక చర్యలు ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడాని నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సహాయక చర్యల కోసం ఎన్.డి.ఆర్ .ఎఫ్ ,రైల్వే,సింగరేణి,నేవి బృందాలు అక్కడికి చేరుకున్న వాటిని సమన్వయం చేసే తెలివి తేటలు, సామర్థ్యం ప్రభుత్వంతో లేకపోవడంతో ఆ బృందాలు నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నాయని అన్నారు.ఉత్తమ కుమార్ మాటలు సిగ్గుచేటు.తమ నిస్సహాయతను బి.ఆర్.ఎస్ పార్టీపై ఉత్తమ్ తెలపడాని నిరంజన్ రెడ్డి ఖండించారు.



ఎస్.ఎల్.బి.సి టన్నెల్ పనులు బి.ఆర్.ఎస్ చేపట్టలేదని మంత్రి వ్యాఖ్యనిచడాని నిరంజన్ రెడ్డి ఖండిస్తూ కాంగ్రెస్ పాలనలో 3300మీటర్లు తవ్వితే మా హయాములో కరోన వచ్చిన 3600మీటర్ల టన్నెల్ సమర్థవంతంగా కె.సి.ఆర్ త్రవించారని అన్నారు. మంత్రులు రోజు ఉదయం ,సాయంత్రం అక్కడికి వచ్చి కేవలం ప్రెస్ మీట్లకు హాజరై ఒక పర్యాటక కేంద్రానికి వచ్చినట్లు రావడాని నిరంజన్ రెడ్డి ఖండించారు.సహాయక బృందాలను అభినందించిన నిరంజన్ రెడ్డి.కార్మికుల ప్రాణాలు కాపాడడానికి నిరంతరం కృషి చేస్తున్నఎన్.డి.ఆర్.ఎఫ్,రైల్వే,నేవి,సింగరేణి బృందాలను వారు చేపడుతున్న చర్యలను నిరంజన్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి ప్రాణాలు కాపాడాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి..

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 27 :** మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలిసింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాంమాపై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమేసింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు.సింగరేణి భవన్ లో సీఎండీ ఎన్.బలరామ్కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి సింగరేణి భవన్, బొగ్గు ఆధారిత సిమెంటు,స్పాంజ్, ఐరన్,సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా,తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా, సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్



టన్నుల బొగ్గులో, 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని,ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ... సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు.రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ,పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమాలోచనలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగరేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభానీ , జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్,ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రా టెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

# రెండవ రోజు కూడా విద్యార్థి మృత దేహం దొరకలేదు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలంలోని గుండాలలో శివరాత్రి రోజు కోనేరులో విద్యార్థి ఓమేష్ గల్లంతైన విషయం తెలిసిందే. రెండవ రోజు వరకు ఆచూకీ లభించలేదు. గురువారం సాయంత్రం వరకు ఎన్డీఆర్ఎఫ్ బృందం రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపుగా 70 ఫీట్ల లోతులోకి ఎన్డిఆర్ఎఫ్ ఇద్దరు సిబ్బంది క్రేన్ సహాయంతో రోప్ ద్వారా లోపలికి వెళ్లి గాలించారు. కోనేరు లోపల ఒక ఊహలాక సొరంగంలు ఉన్నాయని, కానీ లోపల బురద ఎక్కువ ఉందని, అనువణువు కొంతమేర ప్రాంతాన్ని గాలించారు. కోనేరులో గల్లంతైన కుమారుని ఆచూకీ లభ్యం కాకపోవడంతో.కుటుంభ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఓమేష్ ఆచూకీ కోసం ఆలయ ఆవరణంలో ఉత్కంఠత నెలకొంది. పోలీస్, ఫైర్ సిబ్బంది, ఎన్టిఆర్ఎఫ్, ఉన్నత అధికారులు గాలింపు చర్యలు గురువారం సాయంత్రం వరకు కొనసాగించారు. నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ అమరేందర్ ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పరిశీలించి, నిర్విరామంగా కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# మల్లిఖార్జునస్వామి వారి ఆశీస్సులతో ప్రజలు పాడి పంటలతో చల్లగా ఉండాలి

### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం వెంకటాపూర్,జీడిపల్లి మరియు పరిసర గ్రామాలపెద్దబండ మల్లిఖార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనడానికి విచ్చేసిన సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం మల్లిఖార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులతో పరిసర ప్రాంత ప్రజలందరు ఎల్లప్పుడూ పాడిపంటల తోఅష్టఐశ్వర్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి,ఇంత ఘనంగా స్వాగతం పలికిన ఇరు గ్రామాలప్రజలకు, నాయకులకు ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు,ఇరుగ్రామాల నాయకులు,ప్రజాప్ర తినిధులు,పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,వీరితో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# ఫలించిన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి

### ఇక నుంచి ఆఫీసుల చుట్టూ తిరగడం రద్దు హాస్పిటల్ నుండే డైరెక్ట్ రిఫెరల్




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** అత్యవసరంగా హాస్పిటల్ లో చేరిన ఉద్యోగి లేక అతని బంధువుల ఆరోగ్య పరిస్తితి ఆందోళనకరంగా మారిన పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ హాస్పిటల్ కు రెఫరల్ చేసే సందర్భంలో ఉద్యోగి పనిచేసే చోట నుండి రెఫరల్ ఫోటోలతో కూడిన అప్లికేషన్ పై మేనేజర్, వెల్ఫేర్ ఆఫీసర్ సంతకాలు తీసుకురావడంలో ఎంతో విలువైన సమయం మించిపోయి హాస్పిటల్లో పేషెంట్ యొక్క పరిస్థితి విషమంగా మారి ప్రాణాలను సైతం కొల్పోతున్నందున ఈ పరిస్థితి మారాలని ఈ ఆదునిక కాలంలో కూడా ఇంకా పేపర్ల పై సంతకాలు పెట్టే పరిస్థితి మారాలంటే ఐ ఎన్ డి యు సి సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ సింగరేణి సి అండ్ ఎండికి, డైరెక్టర్లకు వివరించి విన్నవించిన కారణంగా ఎట్టకేలకు పేపర్లోతో సంబంధం లేకుండా హాస్పిటల్ నుండే నేరుగా రెఫరల్ చేయుటకు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడుతూ సంప్రదింపులు చేస్తూ కార్మికుల శ్రేయస్సుకై ఐ ఎన్ టి యు సి పాటుపడుతుందని మరోసారి రుజువైంది. ఈ సదుపాయం కల్పించడంలో కీలక పాత్ర వహించిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కి సింగరేణి సమస్త ఉద్యోగుల తరుపున తెలుపుతున్నారు. ఈ ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి సి అండ్ ఎండి కి జనక్ ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ప్రతి ఓటర్ తన ఓటు హక్కును వినియోగించుకోవాలి...



### పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఓటు కలిగిన ప్రతి ఒక్క పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని, రామగుండము, పెద్దంపేట్, బసంత్ నగర్, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



### ..... ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా

### పట్టభద్రుల స్థానానికి 68.50%, ఉపాధ్యాయుల స్థానానికి 94.42% పోలింగ్ నమోదు

### రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :** పెద్దపల్లి జిల్లాలో పట్ట భద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా అన్నారు.గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా , జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న పట్టభద్రులు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా మాట్లాడుతూ, జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగిందని, గ్రాడ్యుయేట్స్ ఎన్నికలలో పురుషులు 13098 మంది, మహిళలు 8160 మొత్తం 21259 మంది ఓటర్లు అనగా 68.50% శాతం, టీచర్స్ ఎన్నికలలో పురుషులు 611 మంది, మహిళలు 438 మొత్తం 1049 మంది ఓటర్లు అనగా 94.42 శాతం పోలింగ్ జరిగిందని ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించామని అన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రామగుండం లోని సేక్రేడ్ హర్ట్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ పర్యటనలో రామగుండం తాహసిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# పట్టభద్రుల భవిత కోసం ఓటేయండి :

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** పట్టభద్రుల భవిత కోసం ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ కోరారు. గురువారం రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని పట్టణంలోని సేక్రెట్ హార్ట్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పౌరుడి అస్తిత్వానికి ప్రతీక ఓటు. దేశ స్థితి, గతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం, కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారని తెలిపారు

# ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కు 20 నెలల జైలు శిక్ష 4 వేల జరిమానా.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** నిర్లక్ష్యం గా ట్రాక్టర్ నడిపి వ్యక్తి మృతి,మరొక్కరి గాయాలకు కారణమైన వ్యక్తికి 20 నెలల జైలు శిక్ష ,?4వేల జరిమానాను విధిస్తూ గోదావరిఖని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి గురువారం తీర్పునిచ్చారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ .రామగిరి పోలీస్ స్టేషన్ పరిధి లద్నాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి పొన్నం గౌడ్(48) గీత కార్మికుడు అతని భార్య పద్మ 19/11/2016 తమ ద్విచక్ర వాహనం పై బొక్కల గుట్ట కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమం లో అల్లూరు సబ్ స్టేషన్ వద్ద 8 ఇంక్లైన్ కాలనీ కి చెందిన భీమగోని విద్యా సాగర్ ట్రాక్టర్ ను ను ను అతివేగం గా ,అజాగ్రత్తగా. నడిపి ద్విచక్ర వాహనం పై వస్తున్న దంపతులను ఢీకొట్టాడు. ఈ ప్రమాదం లో పొన్నం గౌడ్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా అతని భార్య పద్మ కు సాయి టం గాయాలయ్యాయి. మృతుని బావ మరిది లద్నాపూర్ కు చెందిన పులిబాపు పిర్యాదు మేరకు అప్పటి రామగుండం ఎస్ ఐ ఎం.లక్ష్మయ్య విద్యాసాగర్ పై కేసు నమోదు చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ ను దాఖలు చేశారు. అనంతరం టు టౌన్ ప్రస్తుత సీఐ పి..ప్రసాద రావు ,ఆధ్వర్యం లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎలిగేటి మల్లేశం లు సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నహేదఫర్వీన్ తన వాదనలు వినిపించారు. నేడు నిందితుని పై నేరం రుజువు కావటం తో న్యాయ మూర్తి శిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు. నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్ ,డీ సి పి చేతన ఐపిఎస్., ,ఏ సి పి మడత రమేష్ లు అభినందించారు.

## మహిళపై అత్యాచారం, హత్య

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా లో దారుణం జరిగింది. సదాశివపేట శంభు లింగేశ్వర ఆలయం వెనకాల మహిళా మృతదేహం లభ్యమయింది. మహిళను అత్యాచారం చేసి హత్య చేసినట్లు స్థానికల అనుమానం. వస్త్రాలు లేకుండా, తలపై బండరాయితో కొట్టినట్లు మహిళ మృతదేహం పడివుంది. మహిళను దుండగులు రాత్రి అత్యాచారం, హత్య చేసి పారిపోయినట్లు అనుమానం. స్థానికలు పోలీసులకు, కుటుంబం సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న సదాశివపేట పోలీసులు, క్లూస్ టీం విచారణ ప్రారంభించారు. మృతదేహం నంది కంది గ్రామానికి చెందిన సార లక్ష్మిగా పోలీసులు గుర్తించారు.

## పౌల్ట్రీ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా ప్రోటీన్ డే

**హైదరాబాద్ :** మన శరీర ఎదుగుదలలో, ఆరోగ్యం విషయంలో ప్రొటీన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రొటీన్ అనేది శరీర నిర్మాణానికి, ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. ప్రపంచ ప్రొటీన్ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్లోని సంస్థ కార్యాలయంలో పౌల్ట్రీ ఇండియా, ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మ్యాన్ఫ్యాక్చరర్స్ అసోసియేషన్(ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ దేశంలో 73 శాంతి మంది ప్రొటీన్ లోపంతో బాధపడుతున్నారని జనాభాలో 17 శాతం మంది తక్కువ బరువు, వాటివల్ల కలిగే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రతిరోజూ ఒక కిలో శరీర బరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ తీసుకోవాలని సిఫారసు చేసిందని ఒక గుడ్డు సగటున 6 గ్రాముల ప్రొటీన్ను అందిస్తుందని అన్నారు. గుడ్డులో అత్యంత విశేషమైన పోషకాలు లభ్యమవుతాయని అందువల్ల ప్రతి ఒక్కరు రోజు ఒక గుడ్డు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## మార్కెట్ లోకి మల్టీ యుటిలిటీ ఈ స్కూటర్

**హైదరాబాద్ :** ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ న్యూమెరస్ మోటార్స్ ... మల్టీ యుటిలిటీ ఈ స్కూటర్ అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్ తాజ్ డెక్కన్ హోటల్ లో న్యూమెరస్ మోటార్స్ ఈవీ స్కూటర్ వైస్ ప్రెసిడెంట్ సౌందరరాజన్ లాంచ్ చేశారు. అత్యాధునిక ఫీచర్ల తో రూపొందించిన ఇవి స్కూటర్ డ్యుయల్ బ్యాటరీతో పనిచేస్తుందని ఒకసారి ఛార్జింగ్ చేస్తే 140 కిలోమీటర్లు ప్రయాణించవచ్చున్నారు. ప్రస్తుతం 14 నగరాల్లో తమ నెట్వర్క్ విస్తరించామని.. 2026 నాటికి 170 మంది షోరూములు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

## కన్నుల పండుగల శివపార్వతుల కళ్యాణం

**భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**

**సంధ్యావేళలో ఘనంగా శివపార్వతుల రథోత్సవం.**





**తుగ్గలి :** తుగ్గలి మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామం నందు శివపార్వతుల కళ్యాణం పంచభూతాల సాక్షిగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కన్నుల పండుగల గురువారం రోజున నిర్వహించారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని వేకువజాము నుండే శివునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించిన అనంతరం వీరారెడ్డి, గుర్రప్ప దంపతుల ఆధ్వర్యంలో శివపార్వతులకు వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని నిర్వహించారు.శివపార్వతుల కళ్యాణానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై,ప్రత్యేక అభిషేక పూజలను నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం కందుల వ్యాపారస్తులు దస్తగిరి భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.చెన్నంపల్లి గ్రామ నీటి సంఘం అధ్యక్షులు సప్లయర్ గోపాల్ రెడ్డి శివపార్వతుల కళ్యాణానికి మరియు రథోత్సవ అలంకరణకు రెండున్నరకు క్వింటాళ్ల పూలను అందజేశారు. సాయంకాలం 5 గంటలకు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శివపార్వతుల రథోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజల ఐక్యమత్యంతో శివపార్వతుల కళ్యాణం మరియు రథోత్సవం కన్నుల పండుగల చెన్నంపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి,మా భాష,రామయ్య,గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి కొత్తపల్లి రైల్వే స్టేషన్

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా వాసులు ఏళ్లుగా ఎదురు చూస్తున్న కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే పనుల్లో భాగంగా ఈ మార్గంలోని రైల్వేస్టేషన్లు కొత్త సొబగులు సంతరించుకున్నాయి. కీలకమైన కొత్తపల్లి రైల్వే స్టేషన్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి.వచ్చే నెలలో ఈ స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# శాంతిఖని భూగర్భ బొగ్గు గని అభిప్రాయ సేకరణ వివిధ నాయకులతో..

**అగ్ని ధార న్యూస్. మందమర్రి ఫిబ్రవరి 27 :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి. దేవేందర్ అధ్యక్షతన, మందమర్రి జి.ఎం కార్యాలయంలో ని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో.. శాంతిఖని భూగర్భ బొగ్గు గని ప్రజాభిప్రాయ సేకరణను పునర్ధ్రువీకరణ కొరకు తెలంగాణా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, నిజామాబాద్ వారు మంచిర్యాల్ జిల్లా కలెక్టర్ అనుమతితో తేది: 06.మార్చి ఉదయం 11 గంటలకు నిర్వహించబడు కార్యక్రమం గురించి ఐఎన్ టి యు సి, టిబి జి కె ఎస్,సి ఐ టీ యు, బి ఎమ్ ఎస్. నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జి.ఎం జి.దేవేందర్ మాట్లాడుతూ... శాంతిఖని భూగర్భ బొగ్గు గని 1954వ సంవత్సరములో ప్రారంభించబడినది అని, 2006వ సంవత్సరములో (ఎమ్ ఓ ఈ ఎఫ్ %ఙ% సీసి) మంజూరు చేసిన పర్యావరణ అనుమతి (ఈ ఎస్) ప్రకారం 681.23..హెక్టార్ల ప్రాజెక్టు ప్రాంతములో సాలీన 1.167 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్వహించబడుతున్నది.ఈ భూగర్భ గని కార్యకలాపాల కోసం అదనపు భూమి అవసరం లేదు. కేంద్ర పర్యావరణ అటవీ




మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ( ఎమ్ ఓ ఈ ఎఫ్ % సీసి) వారు ప్రకటించిన ఎస్.ం సంఖ్య 1530 (ఈ), తేది 06.04.2018 ప్రకారం పునర్ధ్రువీకరణ విభాగం క్రింద పర్యావరణ అనుమతులు తీసుకొనుటకు జారీ చేసిన సూచనల నియమావళిలో ప్రతిపాదించిన విధంగా ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేయటం జరుగుతున్నది అని అన్నారు.ఈ యొక్క ప్రజాభిప్రాయసేకరణను పునర్ధ్రువీకరణ కొరకు తెలంగాణా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, నిజామాబాద్ వారు మంచిర్యాల్ జిల్లా కలెక్టర్ అనుమతితో తేది: 06.మార్చి ఉదయం 11 గంటలకు వేదిక ,శాంతిఖని పాత మైన్ ఆఫీసు సమీపమున, ఆకెనపల్లి గ్రామపంచాయతీ, బెల్లంపల్లి మండలం లో నిర్వహించబడునని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్,ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,డీ.జీ.ఎం.ఐ.ఈ.డి రాజన్న, ఎన్విరాన్మెంటల్ సెల్ అధికారి వెంకటరెడ్డి, డివైపిఎం మైత్రేయ బందు, ఐటీ అధికారి రవి,ఐ.ఎన్.టి.యు సి నాయకులు కాంపల్లి సమ్మయ్య(సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్), దేవి భూమయ్య(ఏరియా వైస్ ప్రెసిడెంట్), మిట్ట సూర్యనారాయణ, శంకర్రావు,బుచ్చయ్య, శ్రీనివాస్(సెంట్రల్ సెక్రెటరీ), నరేందర్, టీబీజీకేఎస్ నాయకులు, జే.రవీందర్(సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్),మేడిపల్లి సంపత్,(ఏరియా వైస్ ప్రెసిడెంట్), సిఐటియు నాయకులు, వెంకటస్వామి,(ఎస్ సి ఈ య, సిఐటియు వైస్ ప్రెసిడెంట్), కుమారస్వామి, సత్యనారాయణ, బి.ఎం.ఎస్ నాయకులు, రమేష్ (ఏరియా వైస్ ప్రెసిడెంట్), ప్రదీప్ కుమార్ (ఏరియా సెక్రెటరీ) పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్

**కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్ కు పూలమాల వేశాడా..?**

**మంత్రి. జూపల్లి కృష్ణా రావు.**

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :**గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచెత్తడంతో, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు అన్ని పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర అబ్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి. జూపల్లి మాట్లాడుతూ మార్చి 2న వనపర్తి నియోజకవర్గంలో రూ.721 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారని అన్నారు.వైఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నెల్ సొరంగ%శీ% పనులు 2006లో ప్రారంభించడం జరిగిందని,దాదాపు 44కి. మీ సొరంగం పనులకు గాను..25కి.మీ పనులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తి కావడం జరిగిందన్నారు. 10ఏండ్ల కేసీఆర్ పాలనలో 11కి. మీ మాత్రమే సొరంగం పనులు పూర్తి చేశారని..రూ. 8లక్షల కోట్లు అప్పులు చేసి కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల్లో సొరంగం పనులు పూర్తి చేసిన కేసీఆర్.. ఈ పనులు ఎందుకు చేయలేదని జూపల్లి ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 3లక్షలకు ఎకరాలకు సాగునీరు అందుతుందని, కాంగ్రెస్ కు పేరు వస్తుందనే ఈ పనులు కేసీఆర్ చేపట్టలేదని విమర్శించారు.తక్కువ ఖర్చుతో ఎలాంటి విద్యుత్ సమస్య లేకుండా సాగునీరు అందించే అవకాశం ఉంటుందని, సమస్యను పరిష్కరించే దిశగా సీఎం. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మాజి మంత్రి. హరీష్ రావు శ్రీశైలం సొరంగం సందర్శించి ,ప్రమాదంలో చనిపోయిన సీఎం. రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదని అనడం సిగ్గు చేటన్నారు. గత ప్రభుత్వ హయంలో కాళేశ్వరం, పాలమూరు -రంగారెడ్డి, శ్రీశైలం పవర్ హౌస్ లో చనిపోతే కేసీఆర్ ఏనాడైన సందర్శించారా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు గురించి ప్రశ్నించే అర్హత కేసీఆర్, హరీష్ రావు , ఇతర బిఆర్ఎస్ నేతలకు లేదన్నారు.ప్రమాద ఘటనకు సంబంధించి బాధితులను కాపాడడం కోసం నేవీ, ఎన్డీఆర్ఎఫ్ సహా 11 సంస్థలను రప్పించి బాధితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందన్నారు.టన్నెల్ లో 11.8 కిలోమీటర్ల లోనికి తాను కూడా వెళ్లానని, అక్కడ భయానక పరిస్థితి నెలకొందన్నారు. దేశంలోని వివిధ సంస్థల ద్వారా నిష్ణాతులను పిలిపించి సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీఎం ఘటన స్థలికి రాకపోయినప్పటికీ ప్రతి రోజూ సహాయ కార్యక్రమాలపై సమీక్షిస్తున్నారన్నారు.గత పదేళ్ల కాలంలో కేసీఆర్ ఏనాడైన అంబేద్కర్ కు పూల మాల వేశాడా అని ప్రశ్నించారు.వనపర్తిలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు.మొదటిసారి సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి రాబోతున్నారని, తాను చదివిన పాఠశాల అభివృద్ధి సహా రూ.721 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి 14 నెలల్లో విద్యా, వైద్య, క్రీడల పరంగా సుమారు రూ.1000 కోట్ల అభివృద్ధి పనులను వనపర్తికి తెప్పించగలిగారన్నారు. జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేస్తున్నారని, సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నారన్నారు. మొదటి సారి శాసనసభ్యులు అయినప్పటికీ నిత్యం ప్రజలతో ఉంటూ ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నారన్నారని మంత్రి. జూపల్లి కొనియాడారు.

**వెయ్యి మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశాలు :ఎంపీ. మల్లు రవి**


బిప్రభుత్వం అమలు చేసిన 6గ్యారంటీలో 5గ్యారంటీలు అమలు చేయడం జరిగిందని.. వనపర్తిలో జాబ్ మేళా, రుణమేళా, స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలతో సుమారు వెయ్యి మంది స్థానికులకు ఉద్యోగాలు కల్పించే పని చేస్తున్నామని ఎంపీ మల్లు రవి అన్నారు.సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడి ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదువుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారని మల్లు రవి అన్నారు.

**తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్న సీఎం. రేవంత్ రెడ్డి :ఎమ్మెల్యే. మేఘా రెడ్డి**

బిఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎం గా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు.14 నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు.మార్చి 2 తేదీన రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలుచేయబోతున్నారని చెప్పారు. వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి,రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. రూ.60 కోట్లతో తాను చదువుకున్న జడ్పీ స్కూల్,జూనియర్ కళశాల అభివృద్ధి కి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు.సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, డిసిసి రాజేంద్రప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో ఓటు వేసిన మంత్రి ప్రభాకర్

**సిద్దిపేట :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా హుస్నాబాద్ టౌన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వేరు వేరు క్యూలైన్ల లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టబద్రునిగా ఓటు హక్కు వినియోగించు కున్న.. మిగతా పట్టభద్రులు అందరి విధిగా ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న విలువ ఆధారంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణ కు రావాల్సిన ప్రాజెక్టు ల పై మాట్లాడారు. తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీ మమ్మల్ని సంప్రదించలేదు రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదు.. ముఖ్యమంత్రి ప్రధాని వస్తే కలవడంలేదు, రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులను కలిసి ఏమేమి కావాలో అడుగుతలేరు అనే కారణంతో 10 సంవత్సరాలు నడిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి గారు, మంత్రులు ఎంపీలు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఫెడరల్ సిస్టం లో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృశ్య రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నాం. రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి బాద్యులువారు ఆపుతున్నట్లు ప్రజలు భావించాల్సి వస్తుంది. ఇప్పటి వరకు మెట్రో మలిదశ ,మూసి ,నీతీతీ అవతల ట్రిపుల్ ఆర్ ,హైదరాబాద్ తాగు నీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించాం. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చల్సి ఉంది. 10 సంవత్సరాలుగా బీఆర్ఎసక్ ప్రభుత్వం మిమ్మల్ని అడుగుత లేదని కారణం చూపారు. మేము కాలికి బట్ట కట్టుకొని కేంద్రం చుట్టూ తిరుగుతున్నాం. ఇవి రాకపోతే మా బాధ్యత అని ఉల్టా దాడి చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న అధికార పార్టీ మంత్రులుగా మీరు ఈ రాష్ట్ర ప్రయోజనాల కనుగుణంగా రాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి నిధులు తేవాల్సిందేనని అన్నారు. నిధులు తేకపోతే ఈ రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని అసమర్థులుగా చూస్తారు. మీరు బీఆర్ఎస్ బ పార్టీ వేరు కాదు అని గమనించాల్సి వస్తుంది. మీరు బిఆర్ఎస్ పార్టీ కలిసి ఇప్పుడు జరుగుతున్న పరిస్థితుల్లో ఢిల్లీలో దోస్తీ



గల్లీలో కుస్తి అని ముందు నుండి చెబుతున్నాం. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి మేము తెలంగాణ ప్రభుత్వముగా ప్రతి రూపాయి జీఎస్టీ ప్రతి పన్ను రూపములో ఎక్కడ తేడా రానివ్వడం లేదు. కానీ తెలంగాణ ప్రయోజనాలకు పై కూడా అంతే స్థాయిలో గట్టిగా కొట్లాడుతాం. తెలంగాణ కు ప్రతి ప్రాజెక్టు తేవాల్సిన బాధ్యత కిషన్ రెడ్డి ది లేదంటే భవిషత్ లో తీవ్ర పోరాటాలు జరుగుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ గా తీసుకున్న కుల సర్వే పై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని కేంద్రం ఎప్పుడైతే ఈ బీసీ కి సంబంధించి మీరు షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చలిసిందే. రాజకీయ కారణం చూపిస్తే సరిపోదు. గుజరాత్ లో ప్రధాని స్టేట్మెంట్ ఉంది కానీ మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారు. క్రికెట్ లు పాకిస్తాన్ ఇండియా అంటూ రాజకీయాలు రెచ్చగొడుతున్నారు. మాకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యం. తమిళనాడు అన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరి మాట ఒక్క మాట మీద ఉంటారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలి వారి బాధ్యత లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు. కేటీఆర్ మాటలు వింటే నవ్వుతున్నారు. ఢిల్లి లో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారు. అందరూ మంచిగా ఉండలని సమృద్ధిగా వర్షాలు ఉండలని నిన్ననే శివరాత్రి మొక్కుకున్నాం. అందరూ మంచిగా ఉండలని మొక్కుకో వర్షాలకు ఎవరు ఏం చేయలేరు. ఈ ప్రభుత్వం తాగు సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని అన్నారు.

# నన్నే కాదు నాకు పుట్టబోయే పిల్లల్ని కూడా వదల్లేదు, ఎందుకింత ద్వేషం..



ప్రేమకు కులమతాలతో పట్టింపు లేదు. అది కేవలం హృదయాల్ని తాకుతుంది. మనసుల్ని ఒక్కటి చేస్తుంది. సమాజం విధించిన కట్టుబాట్లను కాదనుకుని మనసు మాట విని పెళ్లి చేసుకున్నవారికి సూటిపోటి మాటలు తప్పడం లేదు. ఈ విషయంలో ఇప్పటికీ విమర్శలు ఎదుర్కొంటునే ఉన్నానంటోంది హీరోయిన్ ప్రియమణి ఈమె 2017లో ప్రియుడు ముస్తఫ రాజ్‌ను పెళ్లి చేసుకుంది. అప్పటి నుంచి ఇప్పటివరకు తనపై ట్రోలింగ్ జరుగుతూనే ఉందని చెప్తోంది. సంతోషాన్ని పంచుకుందామనుకుంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రియమణి మాట్లాడుతూ.. నేను నా సంతోషకర క్షణాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటాను. అలా నా ఎంగేజ్‌మెంట్ విషయాన్ని ఓ రోజు సోషల్ మీడియాలో వెల్లడించాను. విచిత్రంగా చాలామందికి మా జంటపై విపరీతమైన అనుమానాలు పుట్టుకొచ్చాయి. అతడు నన్ను మతం మార్పిడికి ఒత్తిడి తెస్తాడని ఏవేవో ఊహించుకుని మాపై విషం కక్కారు. జనాలు ఎంతదూరం వెళ్లారంటే.. రేపు మాకు పుట్టబోయే పిల్లలు ఐసిస్‌లో చేరతారని కామెంట్లు చేశారు.

**ఇప్పటికీ అంతే..**

నేను సినిమా ఇండస్ట్రీకి చెందిన వ్యక్తిని అయినంతమాత్రాన మీ నోటికి ఏదొస్తే అది అనేస్తారా? అసలు సంబంధం లేని వ్యక్తుల్ని కూడా విమర్శిస్తారా? ఆ ట్రోలింగ్ వల్ల రెండు, మూడు రోజులపాటు నేను మనిషిని కాలేకపోయాను. ఇప్పటికీ నా భర్తతో కలిసి దిగిన ఫోటోను షేర్ చేస్తే చాలు.. పదిలో తొమ్మిది కామెంట్లు మతం లేదా కులం గురించే ఉంటాయి అని చెప్పుకొచ్చింది. ఇకపోతే ప్రియమణి చివరగా ఆఫీసర్ ఆన్ డ్యూటీ అనే మలయాళ సినిమాలో కనిపించింది. ప్రస్తుతం విజయ్ జన నాయగన్ మూవీ చేస్తోంది. అలాగే ద ఫ్యామిలీ మ్యాన్ 3లో నటిస్తోంది.



# సల్మాన్ ఖాన్ 'సికందర్' టీజర్ రిలీజ్

కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'సికందర్' జై హొ సినిమా తర్వాత ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబోలో ఈ సినిమా రానుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే మూవీ నుంచి గ్లింప్స్‌ను వదిలిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను వదిలింది. "నాన్నమ్మ అతడికి సికందర్ అని పేరు పెట్టింది. తాత ఏమో సంజయ్ అని పెట్టాడు. కానీ ప్రజలు మాత్రం అతడిని రాజాసాబ్ అని పిలుస్తారు అంటూ టీజర్ మొదలైంది. ఈ టీజర్ చూస్తుంటే.. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ టీజర్‌ను మీరు చూసేయండి. ఇక ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుండగా.. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు.



# ఇలాంటి పాత్రల్లో మెప్పిస్తుందా?

పూజా హెగ్డే హీరోయిన్‌గా అరంగేట్రం చేసి దశాబ్దం దాటింది. కానీ ఇన్నేళ్లు గడిచినా ఆమెను ఒక గ్లామర్ హీరోయిన్‌గానే చూస్తున్నారు. ఆమె నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలు చేసింది తక్కువ. 'అరవింద సమేత' లాంటి కొన్ని చిత్రాల్లో మాత్రమే కొంత నటనకు ప్రాధాన్యం లభించింది. అలాంటి పాత్రల్లోనూ ఆమె గ్లామరే హైలైట్ అయింది తప్ప.. నటన గురించి పెద్దగా మాట్లాడుకోలేదు. అందం కోణంలో తప్ప నటన కోసం చూడని కొద్దిమంది హీరోయిన్లలో పూజా ఒకరని చెప్పాలి. అలాంటి హీరోయిన్లను డీగ్లామరస్, పెయిన్ ఫుల్ క్యారెక్టర్లలో చూడడానికి ప్రేక్షకులు ఇష్టపడరు కూడా. గతంలో కాజల్ అగర్వాల్ కూడా ఈ కోవకే చెందేది. ఐతే పూజా కెరీర్లో తొలిసారిగా డీగ్లామరస్ రోల్ చేయబోతోందని.. ఆమెను ఒక షాకింగ్ క్యారెక్టర్లో రాఘవ లారెన్స్ చూపించబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. కాంచన సిరీస్‌లో నాలుగో సినిమా తీయడానికి రాఘవ లారెన్స్ రెడీ అవుతున్న సంగతి తెలిసిందే. ఇందులో పూజా హెగ్డేను కథానాయికగా ఎంచుకున్నాడు. ఆమె ఈ సినిమాలో చెవిటి-మూగ అమ్మాయిగా కనిపించబోతోందనే వార్త ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పూజా లాంటి గ్లామర్ హీరోయిన్ ఇలాంటి పాత్ర చేయడం ఏంటి అని తన ఫ్యాన్స్ అవాక్కవుతున్నారు.




# జూన్ 20న నాగార్జున కుబేర మూవీ..

నాగార్జున, ధనుశ్ కీలక పాత్రల్లో నటిస్తోన్న చిత్రం కుబేర. ఈ సినిమాకు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజవుతుందని భావించినా అలా జరగలేదు. ఈ సినిమా రిలీజ్ కోసం నాగార్జున ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కుబేర టీమ్ విడుదల తేదీని ప్రకటించింది. ఈ మేరకు స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో నాగార్జున్, ధనుశ్‌తో పాటు బాలీవుడ్ నటుడు జిమ్ షర్భ్ కూడా ఉన్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ నాగ్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. రష్మిక హీరోయిన్‌గా నటిస్తుండడంతో ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com